94931 70689 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2016-18

ముస్లింలారా ఏకంకండి
వక్ఫ్ ఆస్తులు రక్షించుకుందాం.
వక్ఫ్ ఆస్తులపై మీ వద్ద ఉన్న
సమాచారాన్ని మాతో షేర్ చేయండి
76809 94755
wakfsoldiers@gmail.com
హుస్సేన్ ఖాన్, అమరావతి

రాజధాని వార్తలు

Voice of Voiceless

ఏపీలో అలస్యమైన జెండా వందనం

4 లో

అమరావతి సంపుటి : 3 సంచిక 19, పేజీలు 4 రూ. 2/- ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక జనవరి సోమవారం 29- ఫిబ్రవరి ఆదివారం 4, 2018

విభజన హామీలను అమలుపరచాల్సిందే

- పెట్రోల్, డీజిల్ ధరలను జీఎస్టీ పరిధిలోకి తేవాలి
- రఘువీరారెడ్డి డిమాండు

రాజధాని డెస్క్ : పార్లమెంటు సాక్షిగా ఆనాటి ప్రధాని మన్మోహన్‌సింగ్ ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేవరకు ఉద్యమాన్ని తీవ్ర తరం చేస్తామని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘువీరారెడ్డి రాజధాని వార్తలకు వెల్లడించారు. ఈనెల 29 నుంచి పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో 184వ నిబంధనలో లోక్‌సభలో నోటీసు జారీ చేసి ప్రత్యేకహోదాపై చర్చలో ఓటింగ్ చేసేట్లు ఒత్తిడి తీసుకువస్తామని ఆయన తెలిపారు. ఈ విషయంపై కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ పట్టుదలగా ఉన్నారని, కాంగ్రెస్‌తోపాటు మరో 14 పార్టీలతో ఈ విషయంపై చర్చించి ఏకాభిప్రాయాన్ని తీసుకువచ్చారన్నారు. ప్రత్యేక హోదాపై పార్లమెంటులో చర్చ చేపడతామని ఇప్పటికే హామీ ఇచ్చారని, దీనిలో భాగంగా ఇప్పటికే కేవీపీ రామచంద్రరావు పార్లమెంటులో ప్రైవేటు బిల్లు ప్రవేశపెట్టారన్నారు. అయితే ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ఈ బిల్లును ఆర్థిక బిల్లుగా పేర్కొని పక్కన పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. భావసారూప్యమున్న అన్నిపార్టీలతో కలసి దీనిపై ఎడతెగని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీ వైసీపీకూడా దీనిపై నోరెత్తడంలేదు సరికదా బీజేపీ ప్రాపకం కోసం ఎదురుచూస్తోందని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రంలోని అధికార తెలుగుదేశం పార్టీ దీనిపై సుప్రీంకోర్టుకు వెళతామని, ప్రతిపక్షం ప్రత్యేక హోదా ఇస్తానంటే కలసి పనిచేస్తామని చెప్పడం దివాళాకోరుతనమన్నారు. కేంద్రంలోని అధికార పార్టీకి అడుగుకు మడుగులొత్తడమే వారి పనని, కేవలం రాజకీయ లబ్ధికోసం ఇరు పార్టీలు ప్రజలను మభ్యపెడుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 2019లో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని యూపీఏ అధికారంలోకి వస్తే మొట్టమొదటి నిర్ణయం ప్రత్యేక హోదా మీదే ఉంటుందని రఘువీరా భరోసా ఇచ్చారు. పెట్రోలు, డీజిల్ రేట్లు పెరిగిపోవడంతో మధ్యతరగతి ప్రజలు దోపిడీకి గురవుతున్నారని, ఇంతకుముందు పెట్రోలు ధర బ్యారెల్ 100 డాలర్లు ఉండగా, రాష్ట్రంలో రూ.50 అమ్మామని, ప్రస్తుతం బ్యారెల్ 35 డాలర్లకు పడిపోయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్య ప్రజల నడ్డి విరుస్తూ రూ. 76 అమ్ముతుండటం దారుణమని మరొక ప్రశ్నకు జవాబుగా ఆయన తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు ఎక్కువగా ఉండగా 10 పైసలు పెరిగితే నానాయాగీ చేసే అప్పటి ప్రతిపక్షం తెలుగుదేశం, అధికారంలోకి వచ్చిన తర్వాత అక్రమంగా దోచుకుంటుందన్నారు. పెట్రోలు,డీజిల్‌లను జీఎస్టీ పరిధిలోకి తెస్తే పెట్రోల్ రేటు రూ. 30, డీజిల్ రేటు రూ. 25 అవుతుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే వీటిని జీఎస్టీ పరిధిలోకి తీసుకొస్తామని రఘువీర రెడ్డి వెల్లడించారు.

జాక్‌పాట్

ఐపీఎల్ వేలంలో దుమ్మురేపిన పాండే, రాహుల్ • మేటి ఆటగాళ్లు 16 మందే

బెంగళూరు: ఆటగాళ్ల వేలాన్ని కొన్ని సెట్‌లుగా విభజించారు. వందల మంది అందుబాటులో ఉన్నా 16 మందికే బీసీసీఐ మేటి ఆటగాళ్ల హోదాను కల్పించింది. వీరి అనంతరం అంతర్జాతీయ ఆటగాళ్లు(క్యాప్‌డ్ ప్లేయర్స్) వేలం కొనసాగింది. ఇందులో మొదటిగా భారత ఓపెనర్ కేఎల్ రాహుల్ జాక్‌పాట్ కొట్టాడు. అతడిని కింగ్స్ ఎలెవెన్ పంజాబ్ జట్టు రూ. 11 కోట్లకు కొనుగోలు చేసింది. కాగా, మరో ఓపెనర్ మురళీ విజయ్‌ను ఏ ఫ్రాంచేజీ కొనడానికి ఆసక్తి చూపలేదు. దీంతో అతడిని అమ్ముడుపోని ఆటగాడిగా ప్రకటించారు. ఇదే విభాగంలో కర్ణాటక బ్యాట్స్‌మన్ కరుణ్ నాయర్‌ను రూ. 5.60 కోట్లకు, అరోన్ ఫించ్‌ను రూ. 6.20 కోట్లకు, దక్షిణాఫ్రికా ఆటగాడు మిల్లర్‌ను రైట్ టూ మ్యాచ్ కార్డు ద్వారా రూ. 3 కోట్లకు కింగ్స్ ఎలెవెన్ పంజాబ్ దక్కించుకుంది.

ఐపీఎల్ వేలంలో యువరాజ్‌కు షాక్

ఐపీఎల్ ఆటగాళ్ల వేలం బెంగళూరులో అట్టహాసంగా ప్రారంభమైంది. ఆటగాళ్ల వేలాన్ని కొన్ని సెట్‌లుగా విభజించారు. కనీస ధర రూ.2 కోట్లు. వారిలో మొదటి సెట్‌లో ఎనిమిది, రెండో సెట్‌లో ఎనిమిది మందిగా విభజించారు. మొదటి సెట్‌లో క్రిస్ గేల్ మినహా ఏడుగురు ఆటగాళ్లు అమ్ముడుపోయారు. చిన్న విరామం అనంతరం రెండో సెట్ వేలం ప్రారంభమయింది. భారీ అంచనాలు పెట్టుకున్న భారత డాషింగ్ క్రికెటర్ యువరాజ్‌కు షాక్ తగిలింది. అతడిని కొనుగోలు చేసేందుకు ఏ జట్టూ అంతగా ఆసక్తి చూపకపోవడంతో కింగ్స్ ఎలెవెన్ పంజాబ్ అతడి ప్రారంభ ధర(రూ. 2 కోట్లు)కే దక్కించుకుంది. ఇంగ్లండ్ కెప్టెన్ జో రూట్‌ను ఏ జట్టూ కొనుగోలు చేయలేదు. రెండో సెట్ వేలంలో మొదటిగా భారత సీనియర్ స్పిన్నర్ హర్భజన్‌ను చెన్నై సూపర్ కింగ్స్ రూ. 2 కోట్లకు కొనుగోలు చేయగా, బంగ్లా ఆల్‌రౌండర్ షకీబుల్ హసన్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ. 2 కోట్లకు దక్కించుకుంది. ఢిల్లీ డేర్‌డెవిల్స్ రూ. 9 కోట్లకు ఆస్ట్రేలియన్ విధ్వంసకర ఆటగాడు మ్యాక్స్‌వెల్‌ను, రూ. 2.8 కోట్లకు గౌతం గంభీర్‌ను కొనుగోలు చేసింది. విండీస్ ఆల్‌రౌండర్ డ్వేన్ బ్రావోను చెన్నై రైట్ టూ మ్యాచ్ కార్డు ద్వారా రూ. 6.40 కోట్లకు దక్కించుకుంది. న్యూజీలాండ్ కెప్టెన్ విలియమ్సన్‌ను సన్‌రైజర్స్ రూ. 3 కోట్లకు దక్కించుకుంది.

మూడో సెట్‌లో కేఎల్ రాహుల్ తర్వాత మరో భారత క్రికెటర్ మనీష్ పాండే కోసం ఫ్రాంచైజీలు పోటీ పడ్డాయి. అతడిని సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ. 11 కోట్లకు కొనుగోలు చేసింది. ఇప్పటి వరకు ఖాతా తెరవని బెంగళూరు రాయల్ చాలెంజర్స్ బ్రెండన్ మెక్‌కల్లమ్‌ను రూ. 3.60 కోట్లకు దక్కించుకుంది. విధ్వంసకర ఆటగాడు క్రిస్ లిన్‌ను రైట్ టూ మ్యాచ్ కార్డు ద్వారా కోల్‌కతా నైట్‌రైడర్స్ రూ. 9.60 కోట్లకు కొనుగోలు

- మిగతా 2 లో

అమ్ముడుపోయిన ఆటగాళ్లు

మనీష్ పాండే(భారత్)	– సన్‌రైజర్స్ హైదరాబాద్	– రూ. 11 కోట్లు
కేఎల్ రాహుల్(భారత్)	– కింగ్స్ ఎలెవెన్ పంజాబ్	– రూ. 11.0 కోట్లు
క్రిస్ లిన్(ఆస్ట్రేలియా)	– కోల్‌కతా నైట్‌రైడర్స్	– రూ. 9.60 కోట్లు
మ్యాక్స్‌వెల్(ఆస్ట్రేలియా)	– ఢిల్లీ డేర్‌డెవిల్స్	– రూ. 9.0 కోట్లు
డ్వేన్ బ్రావో(విండీస్)	– చెన్నై సూపర్ కింగ్స్	– రూ. 6.40 కోట్లు
అరోన్ ఫించ్(ఆస్ట్రేలియా)	– కింగ్స్ ఎలెవెన్ పంజాబ్	– రూ. 6.20 కోట్లు
కరుణ్ నాయర్(భారత్)	– కింగ్స్ ఎలెవెన్ పంజాబ్	– రూ. 5.60 కోట్లు
మెక్‌కల్లమ్(కివీస్)	– బెంగళూరు రాయల్ ఛాలెంజర్స్	– రూ. 3.60 కోట్లు
డేవిడ్ మిల్లర్(దక్షిణాఫ్రికా)	– కింగ్స్ ఎలెవెన్ పంజాబ్	– రూ. 3.0 కోట్లు
విలియమ్సన్(కివీస్)	– సన్‌రైజర్స్ హైదరాబాద్	– రూ. 3.0 కోట్లు
గౌతం గంభీర్(భారత్)	– ఢిల్లీ డేర్‌డెవిల్స్	– రూ. 2.80 కోట్లు
హర్భజన్ సింగ్(భారత్)	– చెన్నై సూపర్ కింగ్స్	– రూ. 2.0 కోట్లు
యువరాజ్ సింగ్(భారత్)	– కింగ్స్ ఎలెవెన్ పంజాబ్	– రూ. 2.0 కోట్లు

రాయపూడిలో సూర్య నమస్కారం

రాజధాని ప్రతినిధి, రాయపూడి : ఎంపీపీఎస్ మెయిన్ పాఠశాలలో విద్యార్థుల చేత సూర్య నమస్కారం నిర్వహించారు. మల్లెల రవీంద్రనాథ్ చౌదరి కుమార్తె పమిడి కృష్ణకుమారి ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. రాయపూడి పంచాయతీ 2 వార్డు నెంబర్ చిలకా బసవయ్య, దడిగి సుబ్బారావు (ఎల్.ఎఫ్.ఎల్.హెచ్‌యమ్), వల్లభాపురం ప్రసాద్, నంబూరు సుజాత కుమారి, కొనుగంటి శేషారత్నం,తాడిబోయిన నాగజ్యోతి ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నిర్వహించారు.

నేడే పల్స్‌పోలియో కార్యక్రమం

రాయపూడి గ్రామంలో ఆదివారం జరగనున్న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ఆరోగ్య ఉపకేంద్రాల్లో 3 పల్స్ బూత్‌లు నిర్వహిస్తారు. రాయపూడి పంచాయతీ ఆఫీసు వద్ద, ఎల్.ఈ స్కూల్, లింగాయపాలెం పంచాయతీ ఆఫీసుల్లో 5 ఏళ్లలోపు వయస్సున్న పిల్లలందరికి, ఆరోగ్య కార్యకర్తలు పోలియో చుక్కలు వేస్తారు. ఈ కార్యక్రమమునకు ముందుగా అవగాహనకోసం పోలియో ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో డాక్టర్. లక్ష్మీనారాయణ, ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు, వార్డునెంబర్ గ్రామస్థులు ఎ.ఎన్ సునీత,ఎం.పి.హెచ్.పి.(ఎమ్) అంగన్‌వాడీ కార్యకర్తలు ఆశావర్కర్లు పాల్గొన్నారు.

అనంతపురం పర్యటనలో

జనసేన అధినేత పవన్

అనంతపురం: జనసేన పార్టీ అనంతపురం జిల్లా కార్యాలయానికి ఆపార్టీ అధినేత పవన్‌కల్యాణ్ భూమి పూజ నిర్వహించారు. జిల్లాలో మూడు రోజులపాటు పవన్ కల్యాణ్ పర్యటిస్తున్నారు. తన పర్యటనలో భాగంగా ఉదయం 11.35గంటలకు పార్టీ జిల్లా కార్యాలయానికి భూమిపూజ నిర్వహించారు. ఇదిలా ఉండగా 2019లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తాను అనంతపురం జిల్లా నుంచే పోటీ చేస్తానని అప్పట్లో పవన్ కల్యాణ్ ప్రకటించిన సంగతి తెలిసిందే.

ఎవరి తొత్తును కాదు

అనంతపురంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ఎలాంటి మార్పు తీసుకొస్తామో బలంగా చాటాలని పిలుపునిచ్చారు. నాపై ఎంతమంది దాడి చేసినా భయపడను. నాపై ఎన్ని ఒత్తిళ్లు తెచ్చి జైల్లో పెట్టినా వెనుకాడనని పవన్ అన్నారు. ప్రజల అండ ఉంటే ఎంత వరకైనా పోరాడుతానని, సమస్యల పరిష్కారానికి ఒక్కోసారి తగ్గాల్సి వస్తుందని, అన్ని ప్రయత్నాలు చేశాక చివరి దశలోనే రోడ్డు మీదకు వస్తానని, క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు తెలుసుకుంటానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

ఓటు బ్యాంక్, కుల, మత రాజకీయాలు చేయనన్ని, ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా మడమతిప్పనని జనసేన అధినేత, సినీ హీరో పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. అనంతపురంలో జనసేన పార్టీ జిల్లా కార్యాలయానికి భూమిపూజ చేసిననంతరం జరిగిన కార్యక్రమంలో పవన్ మాట్లాడుతూ... మీ కష్టమే నా కష్టం.. మీరు నాకు అండగా ఉండండి అన్నారు. ప్రజలకు మేలు చేయడానికే నిరంతరం పోరాటం అన్నారు. రాయలసీమ సమస్యలపై పోరాటం చేద్దామని, సీమ ప్రముఖులను ఢిల్లీకి తీసుకెళ్లి ప్రధానమంత్రికి వినతిపత్రం ఇద్దామని ఆయన అన్నారు. అలాగే రాయలసీమకు ప్రత్యేకంగా ఏం ఇస్తారో ప్రధానమంత్రిని అడుగుదాం... అని పవన్ అన్నారు. ఓటు బ్యాంక్, కుల, మత రాజకీయాలు చేయనన్ని, ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా మడమతిప్పనని జనసేన అధినేత, సినీ హీరో పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. శనివారం అనంతపురంలో జనసేన పార్టీ జిల్లా కార్యాలయానికి భూమిపూజ చేసిననంతరం జరిగిన కార్యక్రమంలో పవన్ మాట్లాడుతూ... మీ కష్టమే నా కష్టం.. మీరు నాకు అండగా ఉండండి అన్నారు. ప్రజలకు మేలు చేయడానికే నిరంతరం పోరాటం అన్నారు. రాయలసీమ సమస్యలపై పోరాటం చేద్దామని, సీమ ప్రముఖులను ఢిల్లీకి తీసుకెళ్లి ప్రధానమంత్రికి వినతిపత్రం ఇద్దామని ఆయన అన్నారు. అలాగే రాయలసీమకు ప్రత్యేకంగా ఏం ఇస్తారో ప్రధానమంత్రిని అడుగుదామని పవన్ సభలో వెల్లడించారు.

ఇబ్రహీం పట్నం నుంచి రాయపూడి (అమరావతి వరకు కృష్ణానదిపై వాహనాల తరలింపుకు ఏర్పాటుకు సిద్ధమవుతున్న అతిపెద్ద బల్లకట్టు (ఫంట్)

29న దుర్గగుడి ఈవోగా పద్మ బాధ్యతల స్వీకరణ

విజయవాడ: దుర్గామల్లేశ్వర దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. పద్మ (ఐఏఎస్) 29 ఉదయం 10.40 గంటలకు బాధ్యతలు స్వీకరించనున్నట్లు దేవస్థానం పాలనా కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది, బ్రాహ్మణవీధిలోని జమ్మిచెట్టు వద్ద ఉన్న ఇంద్రకీలాద్రి పరిపాలనా భవనంలో ఆమె భాధ్యతలను స్వీకరించనున్నారు. అంతకు ముందు ఆమె కొండపైనున్న అమ్మవారిని దర్శించుకుంటారు.

విడతల వారీగా రేషన్ డీలర్ల ఉద్యమం

- సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్
- ఈనెలలోనే నిరసన కార్యక్రమాలు
- తొలిదశలో కార్డుదారులకు ఇబ్బంది లేకుండా...
- ఆ తరువాత విడతలవారీగా ఉద్యమం తీవ్రం

రాజధాని ప్రతినిధి- విజయవాడ : చౌకదరల దుకాణదారులు పోరుబాట పట్టనున్నారు. తమ సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోవడంతో గత్యంతరంలేని పరిస్థితుల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నారు. తొలిదశలో తెల్లకార్డు దారులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వానికి నిరసన తెలియజేసేలా కార్యక్రమాలను రూపొందిస్తున్నారు.

బకాయిల మాటేమిటి?

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డీలర్లకు ప్రభుత్వం రూ. 80 కోట్ల బకాయిలు ఉంది. మధ్యాహ్న భోజన పథకానికి బియ్యం సరఫరా చేస్తే దాని కమిషన్ ప్రభుత్వం చెల్లించట్లేదు. ఏడాదికాలంగా బకాయిలు ఉన్నాయి. వీటిని తోణం విడుదలచేసి ఆర్థికంగా ఆదుకోవాల డీలర్లు కోరుతున్నారు.

దుకాణాల వద్దకే ఉచితంగా రావాలి

నిత్యావసర వస్తువులను గోదాము నుంచి రేషన్ దుకాణానికి ట్రాన్స్ పోర్టు ద్వారా తెచ్చుకోవాలంటే డీలర్లకు రూ. వందల్లో ఖర్చు అవుతోంది. తగినంత ఆదాయం లేకపోవడం వల్ల రాబోయే రోజుల్లో బియ్యం, ఇతర సరకులను గోదాముల నుంచి రేషన్ దుకాణాల వరకు ఉచితంగా (డోర్ స్టెప్ ఫ్రీ డెలివరీ) సరఫరా చేయాలని డీలర్ల డిమాండ్ చేస్తోంది.

ఈ- పోస్ టెక్నీషియన్లను ఏర్పాటేచేయాలి

డీలర్లకు సరకు ఇచ్చే ఎంఎల్ఎస్ పాయింట్లు (గోదాముల్లో) ఈ- పోస్ టెక్నీషియన్లు లేకపోవడంతో సరకు డెలివరీలో జాప్యం జరుగుతోంది. ఈ- పోస్ మిషన్ మూడు నాలుగు గంటలు స్తంభించిపోతే సరకు తీసుకునేందుకు డీలర్లు నానాఇబ్బందులు పడుతున్నారు. మిషన్లు బాగుచేసే టెక్నీషియన్లను గోదాముల వద్ద అందుబాటులో ఉంచాలి.

గౌరవ వేతనం మంజూరు

ప్రస్తుతం బియ్యం మినహా ఇతర సరకుల సరఫరాలను ప్రభుత్వం నిలిపి వేసింది. దీంతో డీలర్లకు క్వింటా బియ్యానికి రూ. 70 కమీషన్ సరిపోవట్లేదు. ఆ స్థానంలో ప్రతినెలా కనీసం రూ. 15 వేల గౌరవ వేతనం మంజూరు చేయాలని కోరుతున్నారు. మూడుళ్లుగా అభ్యర్థిస్తున్నా

- మిగతా 2 లో

రాజధాని వార్తలు

కలం

వామపక్షాలకు దిమ్మెతిరిగే దెబ్బ

బతకనేర్చిన నటుడి దెబ్బతో వామపక్షాలకు దిమ్మతిరిగింది. చెగోవెర, శ్రీశ్రీ ఆదర్శం అంటూ ఆశలు రేపి, రెండు రాష్ట్రాల్లో అధికార పక్షానికి గులాంనంటూ పర్యటించడం ఎర్రవీరులకు మింగుడు పడటంలేదు. అయినా వారి పిచ్చికాని అప్పనంగా రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించే జల్సాలు వదులుకుంటానికి వారేమన్న స్వాతంత్ర్య సమరయోధులా.. దేశం కోసం ఆస్తులు పోగొట్టుకొని ప్రాణాలను తృణప్రాయంగా త్యజించడానికి... ఈరోజుల్లో తమ ఖుషీని ఎవరు వదులుకుంటారు. నిరంతరం ప్రజల వెంట నడిచి ఉద్యమాలు నడిపి, పోలీసుల లాఠీ దెబ్బలు తిని, పశువులను కూరినట్లు వ్యానుల్లో కూరి పోలీస్టేషన్లలో పడేసినా వెరవకుండా ఉద్యమాలు నడపడానకి ఆయనకేమన్నా సిద్ధాంతాలున్నాయా ? అలాంటి నటుడి ఇంటికి ఒక రాష్ట్ర వామపక్షనాయకుడు వెళ్లి పదేపదే ప్రాధేయపడటం దేనికి సంకేతం.. ఎర్రదండులో చేవ చచ్చిందనా ? జాతినంతటినీ ఏకం చేసి పక్కా వ్యూహంతో విద్యార్థులను, మేధావులను ప్రజాక్షేత్రానికి తరలించలేమన్నా నిర్వేదన ఆవహించిందా ?

అన్న పార్టీ పెట్టి, గెలిచిన తర్వాత పార్టీని అమ్ముకుంటే,తమ్ముడు తన అభిమానుల్నే అమ్మకానికి పెట్టేశారు. ఆయన సమక్షంలోనే చంద్రబాబు, మోడీలు ప్రత్యేకహోదా, విశాఖ రైల్వేజోన్, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి, రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణమాఫీ అని కొన్ని వందల హామీలు ఇచ్చి,వాటిని నెరవేర్చేకపోతే లేదంటే ప్రజాపక్షంగా ప్రశ్నించే బాధ్యత ఆయనదే అని నమ్మబలికి ఇప్పుడు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకంటే ప్రజల్ని ఎక్కువ మోసం చేసింది ఈ అధికారదాసోహవాసే.. ప్రజాయాత్రకు తరలివస్తున్న పోకిరీలను చూసి అదంతా తన బలుపు అనుకోవడం భ్రమే.. వారి యాత్రలో మహిళలు, వృద్ధులు, పిల్లలు ఎవరికీ చోటులేదు.. కేవలం దానిలో ఉన్నవారంతా వెర్రి అభిమాన జనం.. అది వాపుకు సంకేతం.. ప్రజాగొంతు నొక్కి, వారి నిరసనను పోలీసు ఉక్కుపాదాలతో అణిచి, ప్రభుత్వాలు సాగిస్తున్న దమననీతిని నిర్భయంగా, నిక్కచ్చిగా, ప్రశ్నించి ప్రజలకోసం ఎంతకైనా పోరాడే తెగువ ఉన్నవాడే నాయకుడవుతారు. లేదంటే ఖల్‌నాయక్‌లగానే మిగిలిపోతారు. అందుకు నిదర్శనం గోదావరి జిల్లా నుంచి వంశీ అనే ఒక వీరాభిమాని ఆయనకు రాసిన లేఖే.

ఏం చెప్పావన్నా.. ఏంచేస్తున్నావు నీ రాజకీయం అర్థం కావడంలేదు. ప్రతిపక్షంలో వారిని విమర్శించి, ప్రశ్నించి ఏం ప్రయోజనం, అధికారంలో ఉన్న వారు ఎంత మోసం చేస్తున్నారు ? నువ్వేకదన్నా ఆరోజు ప్రశ్నిస్తానన్నా వంటూ ఘాటుగా సూటిగా రాసిన వ్యాఖ్యాలు ఆయన అభిమానుల హృదయాలను తొలుస్తున్న ప్రశ్నలుగా భావించవచ్చు. కాస్తో కూస్తో ప్రజలపట్ల గౌరవాభిమానాలు, సామాజిక బాధ్యత కలిగిన నేతలు ఒకప్పుడు ఉన్నారేమోగాని ఇప్పుడు దుర్భిణివేసి వెతికినా ఒక్కరూ కనపడడంలేదు. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వాలను ఎదిరించి ముందుకు వస్తే పడేది రాళ్లు, చెప్పులే ఈ ప్రజాబాహుళ్యం, ఎదురు చూపులు ఉండవు. అది గమనించే ఈ నటుడు అధికారానికి దాసోహం అంటున్నారు. అయినా నిబంధనలకు వ్యతిరేకంగా తన సినిమాను తెల్లవారు ప్రదర్శించడానికి అనుమతిపొంది,అభిమానులకు రూ. 700లకి టికెట్ అమ్ముకునే వ్యక్తిని నమ్మడం జనం తప్పే సుమా..నడక, నడత, నడవడిక, వ్యక్తిత్వం, వ్యక్తిగతం ఏమీ లేని వాడినుంచి ఏదోచేస్తారని అతిగా నమ్మడం ప్రజల బలహీనతే. నాకు కులాలు, మతాలు లేవని చెబుతూ, ముద్రగడ పద్మనాభం పాదయాత్రను అడ్డుకున్న ప్రభుత్వాన్ని ఒక్కమాట అనడానికి సాహసించని సదరు హీరో ఇప్పుడు అదే నాయకుడి వద్దకు తన దూతను రహస్యంగా పంపి, త్వరలో కలుస్తానని చెప్పడం ద్వారా ఆయన ప్రజలకు ఏం చెప్పాలనుకున్నారు ? ఆ వర్గం ఆయన్ను చేర్చుకుంటుందా ?ఏది ఏమైనా సదరు నటుడు చేసింది మాత్రం వంచన..నయ వంచన.. ప్రజా వంచన...

విడతల వారీగా రేషన్ డీలర్ల ఉద్యమం

(మొదటిపేజీ తరువాయి)

ఈ విషయంపై ప్రభుత్వం స్పందించలేదు.

- ఇక రేషన్ డీలర్ల పిల్లలకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందజేయాలి.
- రేషన్ డీలర్లపై అక్రమంగా బనాయిస్తున్న 6ఏ కేసుల వల్ల వారు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఆ కేసులు సత్వరమే పరిష్కారించాలి.
- కారుణ్య నియామకాల ద్వారా చనిపోయిన రేషన్ డీలర్ల కుటుంబాలకు న్యాయం చేయాలి. ఆర్థికంగా ఆదుకోవాలి.

ఈనెల నుంచే నిరసనలు

గతనెల నుంచే నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించాం అయితే, క్రిస్మస్, సంక్రాంతికి ప్రభుత్వం ఇస్తున్న కానుక పేదలకు అందజేయాలని, జన్మభూమిలో భాగస్వామ్యం కావాలని వాయిదా వేశాం. గొల్లపూడిలోని రాష్ట్ర పౌరసరఫరాల కార్యాలయం వద్ద కానీ, డీఎం ఆఫీసుల వద్ద కానీ త్వరలోనే నిరసన కార్యక్రమాలు చేపడతాం.

– కాగిత కొండ, రేషన్‌డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు

జాక్‌పాట్

(మొదటిపేజీ తరువాయి)

చేయగా, ఇంగ్లండ్ ఓపెనర్ జాసన్ రాయ్‌ను ఢిల్లీ డేర్‌డెవిల్స్ రూ. 1.60 కోట్లకు కొనుగోలు చేసింది. దక్షిణాఫ్రికా ఆటగాడు హషీమ్ ఆమ్లా, కివీస్ ఓపెనర్ గప్టిల్, మురళీ విజయ్ అమ్ముడుపోలేదు. నాలుగో సెట్ కొద్ది సేపట్లో ప్రారంభం కానుంది. ఇందులో ఆల్‌రౌండర్లు అందుబాటులో ఉంటారు.

ఏపీ వాసులకు శుభవార్త

ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా ఐదు పాస్‌పోర్టు సేవాకేంద్రాలు

విజయవాడ : ఏపీ వాసులకు శుభవార్త. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా ఐదు పాస్‌పోర్టు సేవాకేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి డీఎస్ఎస్ శ్రీనివాసరావు వెల్లడించారు. ఇప్పటికే నెల్లూరు, కడప, కర్నూల్‌లో పాస్‌పోర్టు సేవాకేంద్రాలుండగా కొత్తగా మరో ఐదు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్ల శ్రీనివాసరావు పేర్కొన్నారు. విజయవాడలో త్వరలో ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయం ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. దీంతోపాటు గుంటూరు, ఒంగోలు, చిత్తూరు, అనంతపూర్, విజయవాడ లలో మరో రెండునెలల్లో పాస్‌పోర్టు సేవాకేంద్రాలు ఏర్పాటు చేస్తామని ఆయన వివరించారు. పాస్‌పోర్టు సేవలను ప్రజల ముంగిటకు తీసుకువచ్చేందుకు వీలుగా మార్చి నెలాఖరులోగా విజయవాడలో ప్రాంతీయ పాస్‌పోర్టు ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తామని ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి వివరించారు.

మహాత్మాగాంధీ ఆచరించిన అహింసే స్ఫూర్తి

69వ వర్ధంతి సందర్భంగా ప్రత్యేక వ్యాసం

"1948 జనవరి 30వ తేదీ సాయంత్రం 5.17 గంటలకు మహాత్మాగాంధీ ఢిల్లీలోని బిర్లాహౌస్‌లో ప్రార్థనా సమావేశాన్ని ముగించి బయటకు వస్తునప్పుడు నాథూరాం గాడ్సే ఆయనకు ఎదురుగా వచ్చారు. గాంధీ పక్కనే ఉన్న సహచరి ఆచాఛటోపాధ్యాయ గాడ్సేను పక్కకు నెట్టివేస్తూ ఆలస్యమైంది. పక్కకు జరగండి అంటూ తోస్తూనే ఉంది. కానీ గాడ్సే పాయింట్ 380 ఏసీపీ, 606824 సీరియల్ నెంబర్ కలిగి బెరెట్టా ఎం.1934 అనే మోడల్ సెమి – ఆటోమేటిక్ పిస్టల్‌తో గాంధీ ఛాతిలోకి మూడుసార్లు కాల్చారు.

మోహన్ దాస్ కరంచంద్ గాంధీ భారతీయులచే ఆదరింపబడుతున్న ఒక గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు. ప్రజలు ఆయనను జాతిపితగా గౌరవిస్తారు. గాంధీ నమ్మే సిద్ధాంతాలు సత్య, అహింస. సహాయ నిరాకరణ, సత్యాగ్రహము ఆయన ఆయుధాలు. 20వ శతాబ్దిలోని రాజకీయ నాయకులలో అత్యధికంగా మానవాళిని ప్రభావితం చేసిన రాజకీయ నాయకునిగా కేబుల్ న్యూస్ నెట్‌వర్క్ నిర్వహించిన సర్వే గుర్తించింది. సత్యాగ్రహం, అహింస పాటించడానికి ఎంతో ధైర్యం కావాలి. న్యాయవాద విద్యను అభ్యసించిన గాంధీకి 1893లో దక్షిణాఫ్రికాలోని నాటల్‌లోని ఒక న్యాయవాద కంపెనీలో సంవత్సరం కాంట్రాక్టు లభించింది. సంవత్సర కాలపరిమితితో కూడిన ఆ కాంట్రాక్టు కోసం దక్షిణాఫ్రికా వెళ్ళిన గాంధీ అక్కడే 21 సంవత్సరాలు గడిపాడు. కేవలం తెల్లవాడు కానందువల్ల రైలు బండి మొదటి తరగతిలోంచి నెట్టివేయడం, హోటళ్ళలోకి రానివ్వకపోవడం వంటి జాతి వివక్షతలు ఆయనకు సమాజంలోని అన్యాయాలను కళ్ళకు కట్టినట్లు చూపాయి... వాటిని ఎదుర్కోవలసిన బాధ్యతను గ్రహించి ఎదుర్కొని పోరాడే పటిమను పెంచుకున్నాడు. భారతదేశంలో నాయకత్వానికి ఇక్కడే బీజాలు మొలకెత్తాయి. భారతీయుల అభిప్రాయాలను కూడగట్టటమూ, అన్యాయాల పట్ల వారిని జాగరూకులను చేయడం ఆయన చేసిన మొదటి పని. నిజాయితీ, అహింస, సౌభ్రాతృత్వము అనే సుగుణాలతో కూడిన జీవితం గడపడంలో ఇది ఒక పరిపూర్ణ భాగము. కార్మికులకు భారతదేశంలో స్వాతంత్ర్యోద్యమం అప్పుడే చిగురు వేస్తున్నది. 1914లో గాంధీ భారతదేశానికి తిరిగి వచ్చి, భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాలలో గాంధీ పాల్గొనసాగాడు. అప్పటి ప్రధాన నేతలలో ఒకరైన గోపాల కృష్ణ గోఖలే గాంధీకి భారత రాజకీయాలు, సమస్యలను పరిచయం చేశాడు. చాలా మంది నాయకులకు ఇష్టం లేకున్నా గాంధీ మొదటి ప్రపంచ యుద్ధంలో బ్రిటీషు వారిని సమర్థించి సైన్యంలో చేరడాన్ని ప్రోత్సహించాడు. బీహారులోని బాగా వెనుకబడిన చంపారణ్ జిల్లాలో తెల్లదొరలు, వారి కామందులూ ఆహార పంటలు వదిలి, నీలి మందు వంటి వాణిజ్య పంటలు పండించమని రైతులను నిర్బంధించేవారు. పండిన పంటకు చాలీచాలని మూల్యాన్ని ముట్ట చెప్పేవారు. పేదరికమూ, దురాచారాలు, మురికివాడలు అక్కడ ప్రబలి ఉన్నాయి. ఆపైన అక్కడ తీవ్రమైన కరువు సంబంవించినప్పుడు సర్కారువారు పన్నులు పెంచారు. గుజారాత్‌లోని ఖేడాలోను ఇదే పరిస్థితి. గాంధీ ఆ పరిస్థితులను వివరంగా అధ్యయనం చేయించి 1918 లో చంపారన్, ఖేడా సత్యాగ్రహాలు నిర్వహించారు. ప్రజలను చైతన్య వంతులుగా చేయడమూ, చదువునూ సంస్కారాన్నీ పెంచడమూ, జాతి వివక్షతను విడనాడడమూ, అన్యాయాన్ని ఖండించడమూ ఈ సత్యాగ్రహంలో భాగం. ఈ కార్యక్రమంలో ఉక్కుమనిషిగా పేరొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ గాంధీకి కుడి భుజంగా నిలిచాడు. ఇలా ఉద్యమ నాయకుడిగా అవతరించిన గాంధీ దేశ స్వాతంత్ర్య పోరాటంలో అనేక ఉద్యమాలు చేపట్టాడు. పలు సత్యాగ్రహాలు నిర్వహించాడు జైలులో ఉన్న సమయంలోనే ఆయన సహదర్మచారిణి కస్తూరిబాయి మరణించింది. దీంతో గాంధీ ఆరోగ్యం బాగా క్షీణించింది.స్వాతంత్ర్యానంతరం గాంధీ ప్రయత్నాలు హిందూముస్లిం విద్వేషాలను నివారించడానికి, ఆత్మ శోధనకు పరిమితమయ్యాయి.

గాంధీపై కాల్పులు జరిపిన గాడ్సే అనంతరం తనంతటతానే పోలీస్ అని కేక వేసి లొంగిపోయారు." గాంధీ అనుచరుల్లో ముఖ్యులైన శ్రీనందలాల్ మెహతా మాత్రం తాను ఇచ్చిన ఎఫ్ఐఆర్‌లో గాంధీ హేరాం అంటూ నేలకొరిగారనే సమాచారాన్ని ఇచ్చారు. గాడ్సే కాల్చిన ఒక బుల్లెట్ గాంధీ ఛాతిలోకి దూసుకొని పోగా మిగిలిన రెండు బుల్లెట్లు పొట్ట నుంచి దూసుకెళ్ళాయి. అతిన్న నిర్బంధించి తుగ్లక్ రోడ్ పోలీసు స్టేషన్‌కు తీసుకొని వెళ్ళారు. అక్కడ ఉప పోలీస్ సూపరింటెండంట్ సర్దార్ జస్వంత్ సింగ్ మొదటి సమాచార నివేదిక తయారు చేశాడు. న్యాయ స్థానాలలో తగివిచారణ అనంతరం నాథూరామ్ గాడ్సేను అతనికి హత్యలో సహకరించిన నారాయణ ఆప్టేలను 1949 నవంబరు 15న ఉరి తీశారు.

మహాత్ముని మరణాన్ని ప్రకటిస్తూ జవహర్‌లాల్‌నెహ్రూ రేడియోలో అన్న మాటలు "మిత్రులారా! మన జీవితాల్లో వెలుగు అంతరించి. చీకటి అలుముకొన్నది. ఏమి చెప్పటానికి నాకు మాటలు కరయ్యాయి. మన జాతిపిత బాపూ ఎప్పటిఆగా మన కంటికి కన్పించడు. మనసు ఓదార్చి, దారి చూపే పెద్దదిక్కు మనకు లేకుండా పోయాడు. నాకూ కోట్లాది దేశ ప్రజలకు ఇది తీరని శోకము". అన్నారు.

ఉపవాసం, స్వీయ క్రమశిక్షణ, ప్రతిజ్ఞ తదితరాల ప్రాముఖ్యత. విలువల ప్రభావం గాంధీపై పడింది. ప్రారంభ దశలో ఉన్న జైన మత ప్రభావం తరువాత కాలంలో గాంధీ ఆలోచనలకు మూలంగా నిలిచాయి. గాంధీ ఒక వ్యక్తి కాదు శక్తి అన్నారు. దేశంలో అశాంతి, అసహనం కరాళ నృత్యం చేస్తున్న వేళ ఆయన బోధనలతో ముందుకెళ్లవలసిన అవసరం ఎంతైనా ఉంది.

– ఖాన్

అంతర్గత భద్రతలో కోస్టుగార్డు సేవలు

ఫిబ్రవరి1న కోస్టు గార్డు దినోత్సవం సందర్భంగా

భారతీయ అంతర్గత భద్రతలో కోస్టుగార్డు ఎంతగానో కృషిచేస్తుంది. భారత జల రక్షణకు, దేశభద్రతకు కేంద్ర ప్రభుత్వం 1977,ఫ్రిబవరి 1 నుంచి దేశానికి ఉన్న అతి పెద్ద సముద్ర తీర ప్రాంత రక్షణ కోసం కోస్టు గార్డును ఏర్పాటు చేసింది. భారత నౌకాదళం కోస్టుగార్డుల అవిర్భావానికి ఎంతోకృషి చేసింది. దీంతో విదేశీ వస్తువుల అక్రమ రవాణాను కూడా అరికట్టగలిగింది.

మొదటి ఈ సంస్థను హోంశాఖ ఆధ్వర్యంలో ప్రారంభించాలని భావించినా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఆ నిర్ణయాన్ని వ్యతిరేకించి రక్షణ రంగ ఆధ్వర్యంలో కొనసాగేలా చర్యలు తీసుకున్నారు. ప్రారంభం అయినప్పుడు కేవలం రెండు కార్వెట్స్, ఐదు పెట్రోల్ పడవలను నౌకాదళం నుంచి కోస్టుగార్డులకు సమకూర్చారు. అయితే ప్రస్తుతం అనేక నూతన ఆధునిక ఆయుధ సంపత్తిని భారత కోస్టుగార్డు కైవసం చేసుకొని శత్రుదేశాలకు హడల్ పుట్టిస్తుంది. ఇండియన్ నౌకాదళాని కి చెందిన వైస్ అడ్మిరల్ వీఏ కామత్‌ను కోస్టుగార్డు డైరెక్టర్ జనరల్‌గా అప్పటి ప్రధాని మొరార్జీ దేశాయ్ నియమించారు. అక్టోబర్ 1999లో పనామాలో నమోదు చేసిన జపనీస్ కార్గో నౌక ఎంవీ అలోంద్ర రైన్‌బో ఇండోనేషియా హైజాక్ చేసింది. దాని సిబ్బందిని థాయిలాండ్ రక్షించగా, నౌక పేరును ఎంవీ మెగారామగా మార్చి కొచ్చి నుంచి పాక్‌కు ప్రయాణిస్తుండగా భారత నౌకా దళం, కోస్టుగార్డు దానిని చుట్టుముట్టి దానిలోని సిబ్బందిని అరెస్టు చేశారు. లంక నుంచి వచ్చిన బ్లాక్ బ్యూటీని భారత్ తూర్పు నావికాదళం చుట్టు ముట్టింది. ఇలాంటి ఘనవిజయాలను ఎన్నో కోస్టు గార్డు స్వంతం చేసుకుంది. భారత కోస్టు గార్డులు ఇతర దేశాల నీవికాదశంతోపాటు అనేక విన్యాసాల్లో పాల్గొన్నారు. 2005లోపాక్ సముద్ర జలాల రక్షణ దళాలతోకలిసి మారిటైమ్ సెక్యూరిటీ ఏజెన్సీ (పీఎంఎస్ఏ) ను భారతప్రభుత్వం ఏర్పాటు చేసింది. దేశ కోస్టుగార్డులు జపాన్, కొరియా లతో కలసి 2006లో సాహస విన్యాసాలను నిర్వహించారు. 2008లో ముంబై దాడుల అనంతరం భారత ప్రభుత్వం ఇండియన్ కోస్టుగార్డు పరిధిని మరింత విస్తృత పరచింది. దీనిలో భాగంగా 2020నాటికి 150 అధునాతన నౌకలు, రెండు ఇంజన్లు కలిగిన 100 ఎయిర్ క్రాఫ్టులను సమకూర్చుకునే దిశలో అడుగులు వేస్తుంది. పశ్చిమ ప్రాంత కోస్టుగార్డుకు ముంబై కేంద్రంగా కమాండర్ సురేంద్రపాల్ సింగ్ ఆద్వర్యంలో ఈ శాఖ పనిచేస్తుంది. తూర్పు ప్రాంత సముద్రతీరానికి చెన్నై కేంద్రంగా కమాండర్ సత్యప్రకాష్, ఈశాన్య ముఖ్యపట్టణంగా కోల్‌కత దీని కమాండర్ వీఎన్ఆర్ మూర్తి, అండమాన్, నికోబార్ ముఖ్యపట్టణంగా పోర్టుబ్లెయిర్ ఉండగా కమాండర్ ఎన్‌నటరాజన్, ఆగ్నేయ ప్రాంతానికి గాంధీనగర్ కేంద్రంగా ఉండగా కమాండర్ కులదీప్ సింగ్ షారోన్ ఆధ్వర్యంలో దేశంలోని మూడు వైపులా ప్రతినిత్యం పహారాకాస్తూ దేశఅంతర్గత భద్రతను పరిరక్షిస్తున్నారు.

రవీంద్రుడు మెచ్చిన కవి, సమసమాజ స్ఫూర్తి ముఖ్థం

ఫిబ్రవరి 4న ముఖ్థాం మొహియుద్దీన్ 99వ జయంతి సందర్భంగా

ప్రపంచ ప్రజల క్షేమం, కార్మిక వర్గ సౌభాగ్యం కోరుతూ పోరుబాటను ఎన్నుకున్న మహనీయుడు ముఖ్థాం మొహియుద్దీన్. 1908 ఫిబ్రవరి 4న ప్రస్తుత తెలంగాణలోని మెదక్ జిల్లా ఆందోల్ గ్రామంలో జన్మించిన మఖ్థాం పూర్తిపేరు అబూ సయీద్ మహ్మద్ మఖ్థాం పూర్తిపేరు అబూ సయీద్ మహ్మద్ మఖ్థాం మొమియుద్దీన్ ఖాద్రి. తండ్రి గౌస్ మొహియుద్ధీన్ తహశీల్దార్ కార్యాలయంలో ఉద్యోగి. అతని నాలుగేండ్ల వయస్సులో తండ్రి మరణించడంతో పినతండ్రి బషీరుద్ధీన్ ఇంట పెరిగారు. పినతండ్రి ఇంట భోజన సమయంలో దస్తర్ మీద అంతా ఆసీనులయ్యాక, భారతదేశంలో సాగుతున్న జాతీయోద్యమం విశేషాలతోపాటు రష్యాలో ప్రజలు సాధించిన విజయాలను, ఆ విజయాల పర్యవసారంగా ప్రజాజీవనంలో రానున్న మార్పులను ఆయన వివరించారు. ఆర్థిక – సాంఘిక అసమానతలు లేని సమాజం గురించి పినతండ్రి చెప్పిన మాటలు పదేళ్ల మఖ్థాంను ఆకట్టుకున్నాయి. మెదక్ జిల్లా సంగారెడ్డిలో మెట్రిక్యులేషన్ పూర్తిచేసిన మఖ్థాం ఉన్నత చదువుల కోసం 1929లో హైదరాబాదు చేరుకున్నాడు. పరిహాసాలకు, ఆయన రచించిన 2 విదురుల గృహాలు, అల్లరికి ఎప్పుడూ ముందుండే మఖ్థాం సహాధ్యాయులందరికీ ఆప్తుడు. జమాలుద్ధీన్ జోక్స్ అంటూ ప్రసిద్ధి చెందిన జోక్స్‌లో కన్పించే జమాలుద్దీన్ పాత్రను మఖ్థాం స్వయంగా సృష్టించారు. ఉర్దూనాటకం మీద పరిశోధనా పత్రం సమర్పించి ఆయన డాక్టరేట్ సాధించారు. మొదట చిన్నచిన్న ఉద్యోగాలు చేస్తూ వచ్చిన ఆయన 1929లో హైదరాబాద్ సిటీ కాలేజ్‌లో అధ్యాపకునిగా చేరారు. ప్రజలు అనుభవిస్తున్న కష్టనష్టాలు, అలవికాని, దాస్యాన్ని మఖ్థాం నిశితంగా పరిశీలించారు. ముస్లింలు – హిందూవులలోని కొన్ని వర్గాలు, సంస్థలు ఇరువర్గాల మధ్య తగాదాలను సృష్టిస్తున్న పరిస్థితులు ఆయనకు ఆందోళన కలిగించాయి. ఆరోజుల్లో 'నిగార్' పత్రికలో నియేజ్ ఫతేపూర్ అనే పాత్రికేయుడు హేతువాద దృష్టితో రాసే వ్యాసాలు, కవితలు ఆయన్ను ఆకట్టుకునేవి. 1934లో 'టూర్' అనుభావ గీతం ద్వారా తనలోని కవితా తృష్ణకు అక్షరరూపం కల్పించారు. ఫాసిజానికి, బ్రిటీష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా ఆయన రచించిన 2 విదురుల గృహాలు' విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ ప్రశంసలు అందుకుంది. ప్రకృతి వైపరీత్యాలకు నష్టపోయిన బాధితులను ఆదుకోవడానికి కూడా ఆయన ఆదుకోవడానికి కూడా ఆయన నాటకాలు రాసి

పాఠ్యాంశాల్లో మతోన్మాద అంశాలా?ఏఐఎస్ఎఫ్

రాజధాని ప్రతినిధి,అమరావతి : ఇంజనీరింగ్ పాఠ్యాంశాల్లో మతోన్మాదాన్నిపెంచే వేదాలు, పురాణాలు, యోగశాస్త్రాలను ప్రవేశపెట్టడాన్ని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) తీవ్రంగా ఖండిస్తున్నట్లు సమాఖ్యరాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.రంగన్న తెలిపారు ఈమేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు ఇంజనీరింగ్ పరిజ్ఞానం బలహీనపడిందని, దీనిని అభ్యసిస్తే ఉద్యోగావకాశాలు రావడంలేదని కేంద్ర మానవ వనరులశాఖ మంత్రి ప్రకాశ్ జవదేకర్ చెప్పడం చాలా సిగ్గు చేటున్నారు మతోన్మాద పాఠ్యాంశాలను సాంకేతిక విద్యలోచేర్చాలని ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ) కు ప్రణాళికను విడుదల చేయాలని మంత్రి చెప్పడం దారుణమన్నారు సాంకేతిక విద్యాప్రమాణాలపై దృష్టి పెట్టకుండా, కాషాయీకరణ చొప్పించే యత్నాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు అధికారంలో కి వస్తే ఏటా కోటి ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చిన మోడీ ఈ నాలుగేళ్ల కాలంలో ఎంతమందికి ఉద్యోగాలిచ్చారో స్పష్టం చేయాలని రంగన్న డిమాండు చేశారు.

150 ఏళ్ల తర్వాత మళ్లీ బ్లడ్‌మూన్

న్యూఢిల్లీ : 150 ఏళ్ల తర్వాత మళ్లీ బ్లడ్‌మూన్ కనిపించనున్నది. ఈనెల 31న చంద్ర గ్రహణం ఉన్నది. ఈనెలలోనే రెండవసారి అదే రోజున పున్నమి రానున్నది. గ్రహణం మధ్యరాత్రి వేళ ఉంటుందని, చంద్రుడి దిశగా పసిఫిక్ సముద్రం కదులుతుందని శాస్త్ర వేత్తలు తెలిపారు. సెంట్రల్, ఈస్టర్న్ ఏషియాతో పాటు ఇండోనేషియా, న్యూజి లాండ్, ఆస్ట్రేలియా దేశాల్లోనూ గ్రహణం దర్శనమివ్వనున్నది. భారత్‌లోనూ బ్లడ్‌మూన్ కనిపిస్తుందని నిపుణులు తెలిపారు. సుమారు 77 నిమిషాల పాటు గ్రహణం ఉంటుంది. ఆ సమయంలో చంద్రుడిలోని దిగువ భాగం అత్యంత ప్రకాశవంతంగా వెలుగుతుంది. మళ్లీ 2028, డిసెంబరు 31న సంపూర్ణ చంద్ర గ్రహణం చోటుచేసుకోనున్నది. ఆ తర్వాత 2037, జనవరి 31న గ్రాహణం ఉంటుంది. చివరిసారి 1866, మార్చి 31న బ్లడ్‌మూన్ కనిపించింది. గ్రహణం కారణంగా ఆయా రాసుల వారి ఫలితాలు

మేష రాశి : ఈ రాశివారికి వాహన దుర్ఘటన ఉందని అంటున్నారు. తల్లి నుంచి దూరం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.

వృషభరాశి : అక్కాచెల్లెళ్లు లేదా తోబుట్టువులతో గొడవలు, లేదా మీ కుడి భుజానికి గాయం జరుగుతాయి.

మిధునరాశి : నేత్ర దోషం కనిపిస్తుంది. మీ మాటలు వల్ల జైలుకు వెళ్ళే సూచనలు కూడా కనిపిస్తున్నాయి.

కర్కాటక రాశి : వీరికి తల్లితో కలహాలు, వాహనం లేదా స్థలానికి సంబంధించిన సమస్యలు ఏర్పడవచ్చు.

సింహరాశి : పరాయివారు మీకు సమస్యలు తెచ్చిపెడతారు. బయటవారు మీ డబ్బుని దోచుకునే సూచనలు కనబడతున్నాయి.

కన్యారాశి : ఈ రాశి వారికి వ్యాపారంలో నష్టాలు వస్తాయి.ఎవరికైనా డబ్బు ఇస్తే తిరిగి రాకపోవచ్చు.

తులారాశి : తమ పై ఉద్యోగితో లేదా బాస్ తో సమస్యలు ఎదురవుతాయి. తల్లితండ్రులతో లేదా అత్తమామలతో విభేదాలు జరగవచ్చు.

వృశ్చికరాశి : ఈ రాశివారికి యాత్రలు చేయడం వలన నష్టం జరగవచ్చు. భార్యతో గొడవ జరగచ్చు.

ధనుస్సురాశి : ఈ రాశి వారికి శని చెడు ప్రభావం చూపుతుంది. కనుక జాగ్రత్తగా ఉండాలి.

మకరరాశి: ఈ రాశివారు విడాకులు తీసుకునే సూచనలు ఉన్నాయి. అన్నతో గొడవలు పడవచ్చు.

కుంభరాశి : ఈ రాశివారికి బాగానే ఉంది. శత్రువు నాశనం అయిపోతాడు. శత్రుత్వం నశించిపోతుంది.

మీనరాశి : ఈ రాశి వారు ప్రేమికులు విడిపోతారు

ఆక్వా కాలుష్యంపై పిల్

హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నెల్లూరు, గుంటూరు, కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాల్లో పంట పొలాన్ని రొయ్యలు, చేపలసాగ కోసం చెరువుగా చేసి భూముల్ని నాశనం చేస్తున్నారంటూ మద్రాస్ హైకోర్టు రిటైర్లు న్యాయమూర్తి ఇ. ధర్మారావు రాసిన లేఖను హైకోర్టు ప్రజాహిత వ్యాజ్యంగా పరిగణించింది. చెరువుగా చేయడంతో భూములు ఉప్పు కయ్యలుగా మారుతున్నాయని లేఖలో ధర్మారావు ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు సాయంతోనే ఈ దారుణం జరుగుతోందన్నారు. పంటల కంటే ఎక్కువ డబ్బులిస్తామని దళారులు ఆశలకు రైతులు మోసపోయి పంట భూముల్ని చెరువులుగా తవ్వేస్తున్నారన్నారు. రోజూ అనేక ఎకరాల పంట భూములు చెరువులుగా మారిపోతున్నాయని, కొన్నాళ్లకు పంట భూములే లేకుండా పోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వెలిబుచ్చారు. ఈ దారుణాన్ని అడ్డుకోవాలని, పర్యావరణాన్ని కాపాడాలని ధర్మారావు రాసిన లేఖను పిల్‌గా తీసుకున్న హైకోర్టు విచారణ చేపట్టనుంది.

మహిళాహక్కులే మానవ హక్కులు

ఆమె

ప్రపంచ మహిళలూ ఏకంకండి

మహిళాహక్కుల కోసం ప్రపంచవ్యాప్తంగా మహిళలంతా మార్చిలో పాల్గొన్నారు. 'మార్చ్ ముందుకెళుతుంది వెనక్కు చూడు' అంటూ ప్లకార్డులు చేపట్టారు. 2017 జనవరి 1న మహిళాసాధికారత, హక్కుల కోసం మొదటిసారి అమెరికా అంతటా ఈ మార్చ్ ప్రారంభించారు. అమెరికాలోని అన్ని పట్టణాల్లో లక్షలాది మంది మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కెనడా, ఇటలీ, జపాన్, ఇంగ్లాండ్‌ల్లో భారీ ఎత్తున ఈ ప్రదర్శనలు నిర్వహించారు. అమెరికాలోని వాషింగ్టన్, న్యూయార్క్, లాస్‌ఏంజెల్స్ డల్లాస్, ఫిలడెల్ఫియా, చికాగో, శాన్‌ఫ్రాన్సిస్కో, అట్లాంటాల్లో భారీ ప్రదర్శనలు నిర్వహించారు.

మహిళా సాధికారత, వైద్యం, విద్య, లింగసమానత్వం, సమాన న్యాయం, జాత్యాహంకారం, మహిళా రాజ్యాధికారం, మహిళలపై హింసా నిరోధం, పునరుత్పత్తి, లెస్బియన్లు, మహిళాకార్మికులు,వికలాంగ హక్కులు, ప్రాథమకి,వలసదారుల, పర్యావరణ పరిరక్షణ హక్కుల కోసం ప్రపంచ వ్యాప్తంగా మహిళలు, బాలికలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒక్క కెనడాలోనే 38 ర్యాలీలు జరిగాయంటే ప్రపంచ వ్యాప్తంగా మహిళలంతా ఒక్కటవ్వాలన్న కోరిక ఎంత బలంగా ఉందో తెలుస్తోంది. అమెరికాలోని లాస్ ఏంజెల్స్‌లో మహిళా దినోత్సవ ర్యాలీలో ఓటర్ల నమోదు చేపట్టారు.

నల్లజాతి మహిళ, అమెరికన్ ,ముస్లిం, లెస్బియన్లు, హిజ్రాలతో కలిసి మహిళా హక్కుల కోసం నడుంబిగించారు. వారికి కుటుంబాలు నిర్వహించుకునే స్వేచ్ఛాస్వాతంత్రాలు ఉండాలని రక్షణ, ఆరోగ్యకరమైన పర్యావరణ కల్పించాలని వారు గొంతెత్తి నినదించారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు మహిళలు ముందుకు రావాలని, లైంగిక దాడులకు వ్యతిరేకంగా పోరాడాలని, వలసకారులకు రక్షణ కల్పించి తుపాకీ హింసను అరికట్టాలన్న సమస్యలపై వారు ర్యాలీ నిర్వహించారు.

లింగవివక్షత చూపుతూ పోలీసులు అవమానిస్తున్నారని, కొన్నికేసుల్లో జాత్యహంకారం చూపుతున్నారని మహిళలు విమర్శించారు. కోర్టులకు జవాబుదారీ తనం ఉండాలని, రంగుపై వివక్ష చూపరాదనివారు కోరుతున్నారు.మహిళలు ఆరోగ్యకర జీవితాలు గడపడానికి అర్హులన్నారు.

పునరుత్పత్తిపై తమకు పూర్తి స్వేచ్ఛ ఉండాలని,హైఐవీ, ఎయిడ్స్ నిరోధానికి చర్యలు తీసుకోవాలని,లైంగిక విద్యను ప్రవేశపెట్టాలని చట్టబద్ధమైన గర్భవిచ్ఛిత్తి మా హక్కని వారు కదంతొక్కారు. గే, లెస్బియన్ ఎవరైనా మొదట మనిషేనని వారి హక్కులు కాలరాయకూడదని, తరతరాల నుంచి వారిపై కొనసాగుతున్న అణచివేతను నిరోధించాలన్నారు. సమానపనికి సమాన వేతనం ఉండాలని, మహిళలపట్ల వివక్ష కొనసాగరాదన్నారు. పిల్లల సంరక్షణ, ఆనారోగ్య సెలవులు, ఆరోగ్యరక్షణ, జీతంతోకూడిన కుటుంబ సెలవు, పనిచేసేందుకు అనువుగా ఉండే పరిసరాలు, పనిమనుష్యుల నుంచి మహిళారైతువరకు అందరికీ సమాన ప్రాతినిధ్యం కల్పించాలని, సరైన పత్రాలు లేకుండా వలస వచ్చినవారిపట్ల దయాగుణంతో మెలగాలని, కనిష్ట వేతనాలతో బ్రతుకుతున్నవారిని సంఘటితం చేసేందుకు చట్టం రూపొందించాలని డిమాండు చేశారు. అన్ని దేశాల్లో లింగవివక్షత,వయోపరిమితి లేకుండా భావప్రకటనా స్వాతంత్రం, పౌరహక్కులు చట్టంలో కల్పించాలని చెవిటి,మూగ, అంగవైకల్యం కలవారు మన సోదరీమణులుగా, తల్లిగా ఉంటున్నారని వారికి ఆర్థిక అభివృద్ధిలో వారికి చోటు కల్పించాలని కదంతొక్కారు. దేశం, జాతి బట్టి కాకుండా ప్రతి ఒక్కరికీ స్థానం కల్పించాలని మానవహక్కులను వారి నుంచి దూరం చేయకూడదని మహిళా సమాజం గొంతెత్తింది. ప్రతి దేశంలో పరిశుభ్ర తాగునీరు, గాలి, పార్కులు ఉండాలని, పర్యావరణ పరిరక్షణతోనే అది సాధ్యమవుతుందన్నారు. ప్రజా ఆరోగ్యం పట్ల ప్రభుత్వాలు పీనాసితనం చూపకూడదని డిమాండు చేశారు. ఎండలు తీవ్రంగా ఉన్నపటికీ మహిళలంతా ఉత్సాహంగా ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ట్రంప్ అధికార చేపట్టాక రాజకీయ కల్లోలం ఏర్పడిందని, మహిళా సమస్యలపై పాలకులు శ్రద్ధ వహించాలని మహిళలు డిమాండు చేశారు. ట్రంప్ అనుకూల వాదులు కూడా ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

కాలమ్

వైరల్ అయిన

పవన్ వీరాభిమాని లేఖ

గౌరవనీయులైన జనసేన పార్టీ అధ్యక్షులు
పవన్ కల్యాణ్ గారికి నమస్కారం
అన్నా...

నా పేరు వంశీ, గోదావరి జిల్లా నేను నీకు వీరాభిమానిని నా ఇంటిలో కూడా దేవుడి పక్కన నీ ఫోటో వుంటుంది నువ్వు రాజకీయ పార్టీ పెట్టిన తరువాత చాలా సంతోషపడ్డా నా దగ్గర డబ్బులు లేకపోయినా ఆరోజు అప్పుచేసి మరీ నా స్నేహితులు బందువులు ఊరు వాళ్ళకు అందరికీ స్వీట్స్ కోని పెట్టాను ఊరులో నా ఇంటిమీద జనసేన జండా ఎగరేసారు ఇప్పటివరకూ అలానే వుంది కానీ.. ఈ రోజు మాత్రం ఆ జండా తీసేస్తున్నాను అన్నా.. అవమానాలు బరించలేకపోతున్నా... ప్రతి ఒక్కరూ అడుగుతున్నారు మీ నాయకుడు "ఎవరికి ప్రశ్నించడానికి పార్టీ పెట్టాడు" అని నా దగ్గర సమాధానం లేదు అన్నా...నీవు పార్టీ పెట్టిన రోజు పోటీ చేయకుండా ప్రశ్నిస్తా అంటే ప్రజల తరుపున నిల్చోని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తావు అనుకున్నా... కానీ ఈరోజు కొన్ని వందలు హమీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలను ప్రశ్నించటం మానేసి ఓటమి చెందిన ప్రతిపక్ష పార్టీలను ప్రశ్నిస్తున్నావు ఏంటన్నా... ప్రతిపక్ష పార్టీలను ప్రశ్నిస్తే ఏం వస్తుంది అన్నా.. ప్రజలకు ఏం ఉపమోగం అన్నా... వారు ఏమైనా అధికారంలో వున్నారా హమీలు నెరవేర్చడానికి..?నీ సమక్షంలోనే చంద్రబాబు మోడీ కలిసి.. ప్రత్యేకహోదా, విశాఖ రైల్వేజోన్, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ బృతి, రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణమాఫీ అని కొన్ని వందల హమీలు ఇచ్చారు కదన్నా.. వాటిని నెరవేర్చే బాధ్యతనాది అని నువ్వు అన్నావు కదన్నా మరి ఇప్పుడు ఆ పార్టీలు ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు మరి వారిని ఎందుకు ప్రశ్నించలేకపోతున్నావు అన్నా..?ప్రభుత్వాన్ని ప్రశ్నించకపోతే జనసేన పార్టీ ఎవరిని ప్రశ్నించడానికి పెట్టావు అన్నా..?

ఆరు నెలలకు ఒకసారి బయటకు వచ్చి ఒక్క మీటింగ్ పెడితే ప్రజాసమస్యలపై పోరాడినట్టు కాదన్నా.. నిరంతరం ప్రజల మద్యలో వుండి ప్రజా గోంతు రాష్ట్ర ప్రభుత్వాలకు వినబడేలా పోరాడితే ప్రజలకోసం పోరాడినట్టు అన్నా..చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజలు విసిగిపోయారు అన్న ఈ ప్రభుత్వం చేసిన మోసాలు అరాచకాలు చిన్న పిల్లాడిని అడిగినా కూడా చెబుతాడు.. కానీ అదే చంద్రబాబు మీ వలన అధికారంలోకి వచ్చారు.. కొన్ని వందల హమీలు నెరవేర్చలేకపోతున్నా చంద్రబాబును కనీసం ఈ నాలుగు సంవత్సరాలలో ఒక్కసారి కూడా మీరు ప్రశ్నించలేదు.. కనీసం ఒక్కమాట కూడా అనటంలేదు ఏంటో నాకు అర్థం కావడంలేదు మీ రాజకీయం..!

ఇకనుంచి సినిమా పరంగా మీ అభిమానినే కానీ రాజకీయంగా కాదు..! ఇకపై నా ఇంటి పైన జనసేన పార్టీ జెండా కానీ నా చేతితో జెండా పట్టుకోవడం కానీ జై కొట్టడం చేయను.. జనసేన పార్టీకి ఓటు వేయడం జరగదు ఇక సెలవ్... జై హింద్...

మీ వీరాభిమాని
వంశీ
తూర్పుగోదావరి

బ్యాంకులకు మొండి బాకీల భారం

- మరో లక్షన్నర కోట్లు
- అసోచామ్-క్రిసిల్ రిపోర్టు

న్యూఢిల్లీ : భారత బ్యాంకింగ్ రంగాన్ని మొండి బాకీలు తీవ్ర సతమతం చేస్తున్నాయి. వచ్చే మార్చి ముగింపు నాటికి బ్యాంకుల స్థూల నిరర్ధక ఆస్తులు ఏకంగా రూ.9.5 లక్షల కోట్లకు చేరనున్నాయని అసోచామ్-క్రిసిల్ ఒక సంయక్త రిపోర్టులో అంచనా వేశాయి. గతేడాది ఇదే మాసం ముగింపు నాటికి బ్యాంకుల నిరర్ధక ఆస్తులు రూ.8 లక్షల కోట్లుగా ఉన్నాయని ఈ రిపోర్టు పేర్కొంది. దీంతో పోల్చితే ఒక్క ఏడాదిలోనే బ్యాంకుల మొండి బాకీలు రూ.1.5 లక్షల కోట్లు ఎగిశాయి. మొండి బాకీల పరిష్కారంలో భాగంగా అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీల(ఎఆర్‌సి)లకు విస్తృతావకాశాలు లభించనున్నాయి. అదే విధంగా వాటికి సరిపడ మూల ధనం లేకపోవడం వల్ల ఏఆర్‌సీలు కూడా అనుకున్న స్థాయిలో పెరుగుదలను నమోదు చేయకపోవచ్చని ఈ రిపోర్టు పేర్కొంది. జూన్ 2019 నాటికి వీటి వృద్ధి 12 శాతం తగ్గొచ్చని అంచనా వేసింది.

ఒత్తిడి ఆస్తులు 11.5 లక్షల కోట్లు

2018 మార్చి ముగింపు నాటికి బ్యాంకుల స్థూల ఎన్‌పీఏ రూ.9.5 లక్షల కోట్లకు చేరొచ్చని, మొత్తం అడ్వాన్సుల్లో వీటి మొత్తం 10.5 శాతంగా ఉండొచ్చని విశ్లేషించింది. కాగా మొత్తం ఒత్తిడిలో ఉన్న ఆస్తులు విలువ ఏకంగా రూ.11.5 లక్షల కోట్లుగా ఉండొచ్చని అంచనా వేసింది. 2017 సెప్టెంబర్ ముగింపు నాటికి బ్యాంకుల జీఎన్‌పీఏ రూ.8.5 లక్షల కోట్లుగా ఉందని ఆర్థిక శాఖ సహాయ మంత్రి శివ్ ప్రతాప్ శుక్లా ఈ మధ్య కాలంలోనే పార్లమెంట్‌కు తెలిపిన విషయాన్ని ఈ రిపోర్టు గుర్తు చేసింది.

కేటాయింపుల భారం..

మొండి బాకీల కోసం బ్యాంకులు అధిక కేటాయింపులు చేయాల్సి రావొచ్చని ఈ రిపోర్టు పేర్కొంది. అదే విధంగా ఈ పారు బకాయిలను విక్రయించడానికి మరింత డిస్కౌంట్లు అందించాల్సి రావొచ్చు. మార్కెట్‌లో ఉన్న మొండి బాకీలను కొనుగోలు చేయడానికి ఎఆర్‌సిలకు ప్రస్తుతం ఉన్న మూలధన స్థాయి మద్దతు చేయలేదు. రుణ రికవరీ విధానాన్ని మెరుగు పర్చాల్సిన అవసరం ఉంది. ఎఆర్‌సిల రికవరీ రేటు సూచీలు మెరుగ్గా ఉన్నాయని రిపోర్టు పేర్కొంది. రికవరీ నిష్పత్తి ఇది వరకున్న 38 శాతం నుంచి ప్రస్తుతం 44-48 శాతానికి చేరింది.

ఆ రంగాలే గుదిబండ

మొత్తం 50 మొండి బాకీల ఆస్తుల విలువ 40 శాతంగా ఉంది. ముఖ్యంగా లోహ, నిర్మాణ, విద్యుత్ రంగాల మొండి బాకీల విలువ వరుసగా 30 శాతం, 25 శాతం, 15 శాతంగా ఉన్నాయి. మిగితా రంగాల మొండి బాకీలు 30 శాతం విలువ చేస్తాయి. బ్యాంకు దివాలా చట్టం (ఐబిసి) వల్ల రికవరీ కొంత వేగంగా ఉండొచ్చని ఈ రిపోర్టు పేర్కొంది. ఇది వరకు మొండి బాకీల వసూల్లు క్లిష్టంగా ఉండేవని రిపోర్టు తెలిపింది. ఐబీసీ బ్యాంకింగ్ పరిశ్రమ పటిష్టతకు మద్దతు చేయనుందని పేర్కొంది. 2018లో బ్యాంకింగ్ పరిశ్రమలో మరిన్ని సంస్థాగత మార్పులు చోటు చేసుకోవచ్చని అంచనా వేసింది.

రాజధాని క్లాసిఫైడ్స్

వాణిజ్య, క్లాసిఫైడ్ ప్రకటనలకు సంప్రదించండి
9440662699

నివాస ప్లాట్లు

నవులూరు
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ :9440662699

రాయపూడి
రాజధాని ప్రాంతంలోని రాయపూడి గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000,2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9676844442

రెంటల్స్

రాయపూడి
రాజధాని ప్రాంతం రాయపూడిలో 250 గజముల ఖాళీ స్థలము అద్దెకు కలదు
ఫోన్ : 9440662699

రాయపూడి
రాజధాని ప్రాంతం రాయపూడి గ్రామంలో కొత్తగా నిర్మించిన భవనం నందు 2 బెడ్‌రూమ్ అద్దెకు కలదు
ఫోన్ :9951915347

విజయవాడ
విజయవాడలో బస్‌స్టాప్‌కు దగ్గరలో, పార్కింగ్ వసతిగల 2 బెడ్‌రూమ్ ఇల్లు అద్దెకు కావలెను
ఫోన్ : 9676844442

మల్కాపురం
స్వాగత్ మెస్ ఫ్యూర్‌వెజ్
ఫోన్ : 90329 58580

ఇతరములు

తుళ్ళూరు
ఎస్.ఎమ్(స్టైల్ ఫర్ మెన్) ట్రైలర్స్
ఫోన్ 9440307123

వెలగపూడి
సాయి గణేష్ ట్రెడర్స్: నిర్మాణ రంగానికి సిమెంట్,స్టీలు,పైపులు,పెయింట్‌లు అమ్మబడును.
ఫోన్ : 9640811333

పి.యల్.సి.బి డెవలపర్స్
అమరావతి రాజధాని ప్రాంతంలో ఇళ్ల స్థలములు కావలసిన వారు సంప్రదించండి
ఫోన్ : 9676844442

రాయపూడి
చంద్రిక ట్రెడర్స్ నిర్మాణ రంగానికి సిమెంట్, స్టీలు,పైపులు అమ్మబడును.
ఫోన్ : 9908073516

విజయవాడ
విజయవాడలో బస్‌స్టాప్‌కు దగ్గరలో, పార్కింగ్ వసతిగల 1 బెడ్‌రూమ్ ఇల్లు అద్దెకు కావలెను
ఫోన్ : 9676844442

రాయపూడి
రియల్‌ఎస్టేట్ క్రయ,విక్రయాలకు సంప్రదించడం న్యూసింగపూర్ రియల్ ఎస్టేట్
ఫోన్ : 9848442436

మందడం
ఎస్.ఆర్.కె. గ్రాండ్ రెస్టారెంట్
ఫోన్ : 9553023388

రాయపూడి
కాకతీయ ఫుడ్ కోర్ట్
ఫోన్ 9848021898

వాణిజ్య ప్లాట్లు

నవులూరు
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000,2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

ఐనవోలు
రాజధాని ప్రాంతంలోని ఐనవోలు గ్రామ పరిధిలో 500, 1000,2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9676844442

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000,2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9676844442

రెంటల్స్

విజయవాడ
విజయవాడలో బస్‌స్టాప్‌కు దగ్గరలో, పార్కింగ్ వసతిగల 2 బెడ్‌రూమ్ ఇల్లు ఆఫీసుకు కావలెను
ఫోన్ : 9440662699

రాయపూడి
రాజధాని ప్రాంతం రాయపూడిలో 250 గజముల ఖాళీ స్థలము అద్దెకు కలదు
ఫోన్ : 9440662699

రాయపూడి
రాజధాని ప్రాంతం రాయపూడి గ్రామంలో కొత్తగా నిర్మించిన భవనం నందు 1 బెడ్‌రూమ్ అద్దెకు కలదు
ఫోన్ :9951915347

రాయపూడి
రాజధాని ప్రాంతం రాయపూడి గ్రామంలో కొత్తగా నిర్మించిన భవనం నందు 2 బెడ్‌రూమ్ అద్దెకు కలదు
ఫోన్ :9951915347

షాప్స్

తుళ్ళూరు
రేమాండ్స్‌ట్రైలర్స్
ఫోన్ : 9492470426

రాయపూడి
వర్షిత ఫోటోస్టాట్
ఫోన్ : 9985853188

తుళ్ళూరు
వైభవ్ డ్రస్సెస్
ఫోన్ : 9848407935

తుళ్ళూరు
రాజా గోల్డ్ కవరింగ్
ఫోన్ : 9581500500

తుళ్ళూరు
శ్రీసాయి జ్యూయలరీ వర్క్స్
ఫోన్ :9247171083

రాయపూడి
ఖాజా ఖాదర్ రైస్ స్టోర్స్
ఫోన్ : 9603990791

హస్పటల్స్

విజయవాడ
ఆంధ్ర హస్పటల్
డా॥శ్రీమన్నారాయణ
ఫోన్ : 9177219900

విజయవాడ
ఇంధిరారావు మెడికేర్ (సెంటర్)
ఫోన్ : 9440421580

విజయవాడ
న్యూఫేస్ క్లినిక్
డా॥మేహబూబ్
ఫోన్ : 9849122788

విజయవాడ
అష్రఫ్ మెటర్నిటీ & ఇ,ఎన్‌టి
డా॥ రెహమాన్
ఫోన్ : 0866-2475087

విజయవాడ
శ్రీమానస సైకియాట్రిక్
డా॥ అయోధ్య ఆర్.కె
ఫోన్:0866-2436647

గమనిక : క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు. - మేనేజర్

'పద్మావత్' ఔచిత్యానికి కర్ణిసేనకు పొంతనలేదు



సినిమా

సంజయ్‌లీలా బన్సాలీ దర్శకత్వంలో రూపొందిన 'పద్మావత్' చిత్రంలో రాజపుత్రులను శౌర్యప్రతాపాలు,నీతి నిజాయితీలతో, తాము నమ్మిన సిద్ధాంతాలకు ప్రాణాలిచ్చే అసమాన శూరులుగా తీర్చిదిద్దారు. కాని అంతటి గౌరవ మర్యాదలకు వారు అర్హులు కాదేమోనని దేశంలోని ప్రతి ఒక్కరూ భావిస్తున్నారు. అందుకు కారణం వారు చేస్తున్న విధ్వంసమే. సినిమా చూడకుండా, ఎందుకు ఆ చిత్రాన్ని నిషేధించాలో కారణం ప్రస్తావించకుండా, ఏక పక్ష నిర్ణయాలు తీసుకుంటూ ఉత్తరాది రాష్ట్రాల్లో సాగిస్తున్న విధ్వంసం, స్కూలు పిల్లల బస్సుపై వారు జరిపిన అమానుషం భారతీయులను నివ్వెర పరచింది. సుప్రీం కోర్టు ఆదేశాలను ఏమాత్రం బేఖాతరు చేస్తూ మల్టీ ఫెక్సులను, ఆగివున్న 150 కార్లు, షాపింగ్‌మాల్స్ తగులబెట్టి, రాస్తారోకోలతో రవాణా వ్యవస్థను స్తంభింపచేసి వారికి వారే తమ వర్గంపై ప్రజల్లో ఏహ్యభావం కలిగేలా చేసుకున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే ఈ ధ్వంసరచన అమలు జరగడం గుర్తించతగిన విషయం.

నిజానికి ఈ సినిమాలో అల్లావుద్దీన్ ఖిల్జీని అత్యంత కిరాతకుడిగా, హేయంగా చిత్రీకరించారు.

రెచ్చిపోతున్న కర్ణిసేనలు

దీనిపై మైనార్టీలు వ్యధ చెందాలి, నిరసనకు దిగితే వారే దిగాలి కాని దర్శకుడు ఎంతో ఉదాత్తమంగా తీర్చిదిద్దిన పాత్రలే సమాజంలో విద్వేషాలను, విధ్వంసాన్ని సృష్టించడాన్ని ప్రజలు ఏవిధంగా అర్థం చేసుకోవాలి. బన్సాలీ ఈ దేశపు పౌరుడు. అంతకు ముందే అనేక మంచి సినిమాలు చేసిన గుర్తింపు అతనికి ఉంది. బాజీరావ్ మస్తానీ, మేరీకోమ్ లాంటి సినిమాలు తీసారు. ఇంతకు ముందుకూడా ఈ సినిమా వచ్చింది. ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు.

ఎన్నడూ లేనివిధంగా ఈసినిమాను ఆలంబనగా తీసుకొని క్షత్రియ రాక్షస మూకలు చెలరేగిపోవడం ఏమాత్రం సమర్థనీయంకాదు. సుప్రీం ఆదేశాల తర్వాతకూడా ఆయా రాష్ట్రాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం అత్యంత ఆక్షేపణీయం. సినిమాను సినిమాగా చూడకుండా పార్లమెంటును, సుప్రీంకోర్టును పేల్చివేస్తామని అఖిల భారత క్షత్రియ మహాసభ అధ్యక్షుడు భువనేశ్వర్ సింగ్ ప్రకటించారంటే భారతీయ పౌరసమాజం మేల్కొని తక్షణమే తమ రాజ్యాంగాన్ని చిత్తశుద్ధితో అమలు చేయాల్సిన అగత్యం అత్యవసరంగా ఉందని తెలుసుకోవాలి.

– ఖాన్

సంజయ్ లీలా బన్సాలీ

డైరెక్టర్ ,ప్రొడ్యూసర్, స్క్రీన్ రైటర్, ఎడిటర్, మ్యూజిక్ డైరెక్టర్‌గా తన సత్తా నిరూపించుకున్న బన్సాలీ హమ్ దిల్ దే చుకే సనమ్‌తో పేరు తెచ్చుకున్నారు. ఆయనకు 4ఫిలిం ఫేర్ అవార్డులు,10 ఫిలిం అవార్డులు,9 ఐఫా అవార్డులు వచ్చాయి. భారత ప్రభుత్వం ఆయనను పద్మశ్రీతో సత్కరించింది.

పాత సినిమాలు

'మహారాణి పద్మి'ని పేరుతో తమిళ,తెలుగులో 1963లో ఈ సినిమాను విడుదల చేశారు. నాయకీనాయకులుగా వైజయంతిమాల, శివాజీగణేషన్, ఎంఎన్ నంబియార్‌లు నటించారు. ఈ చిత్రానికి చిత్రపు నారాయనమూర్తి దర్శకత్వం వహించారు. ఈ సినిమా అప్పట్లో సూపర్ డూపర్ హిట్ అయింది. 2009మే 25న సోనీ టీవీలో చిత్తోఢ్‌కీ రాణి పద్మిని కా జోహర్ పేరుతో సీరియల్‌గా నిర్మించారు. 48 ఎపిసోడ్లు అయిపోయాక దానికున్న ప్రేక్షకాభిమానంతో లో ఎస్‌డీటీవీ డైరెక్టర్ నితిన్ చంద్రశేఖర్ దేశాయ్ దాన్ని చిత్రంగా రూపొందించారు. చిత్తోఢ్ రాణి పెళ్లి సీను కోసం కోటిరూపాయల నగలు కొనుగోలు చేశారు.

మినుము ధరలు ఢమాల్ !

- విలవిలలాడుతున్న రైతన్న.. క్వింటా రూ.4వేలే పలుకుతుంది.
- పెట్టిన పెట్టుబడులు రావడంలేదని ఆవేదన
- కేంద్రాలు ఏర్పాటుచేసి ఆదుకోవాలని రైతుల డిమాండ్
- ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని ప్రతిపాదనలు వెళ్లాయి: మార్కెఫెడ్ జిల్లా మేనేజర్ నళిని

రాజధాని ప్రతినిధి, గుంటూరు : జిల్లాలో ఏటా వేలాది ఎకరాల్లో మినుము సాగు చేస్తున్నారు. గతంలో క్వింటా పదివేలరూపాయిలు పలకడంతో 2017 ఖరీఫ్, రబీ సీజన్‌లలో కూడా పెద్ద ఎత్తున సాగు చేశారు. అయితే ప్రస్తుతం బహిరంగమార్కెట్‌లో కేవలం క్వింటా రూ.4వేలు మాత్రమే పలుకుతుంది. దీంతో రైతులకు ఏమి చేయాలో తెలియడంలేదు. ఎకరానికి దాదాపు రూ.15వేలు వరకు పెట్టుబడులు పెట్టారు. తెగుళ్లు సమయంలో పెట్టుబడులు మరింతగా పెరిగాయి. అయితే ప్రస్తుతం ధరలు పతనం అవ్వడంతో కొనుగోలు చేసేవారు లేరు. గతేడాది ఖరీఫ్, రబీ సీజన్‌లో పండించిన పంట నిల్వలు పేరుకుపోయాయి. గత ఏడాది నవంబర్‌నెలలో మార్కెఫెడ్ వారు నాఫెడ్ ఆధ్వర్యంలో కొంతవరకు మినుము కొనుగోలు చేశారు. క్వింటా రూ.5,400 కనీసమద్దతు ధర ఇచ్చారు. అయితే వీరు 2017వ సంవత్సరం ఖరీఫ్‌లో సాగు చేసిన మినుమును మాత్రమే కొంత వరకు కొనుగోలు చేశారు. తర్వాత కేంద్రాలు మూసివేయడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. నాఫెడ్ అనుకున్న లక్ష్యం చేరుకోవడంతో కేంద్రాలు మూసివేసినట్లు తెలిసింది. అయితే మిగిలిన మొత్తం మినుము కొనుగోలు చేసేందుకు కేంద్రాలు ఏర్పాటుచేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

కేంద్రాలు తెరిస్తే బహిరంగ ధర పెరిగే అవకాశం

మార్కెఫెడ్ ఆధ్వర్యంలో నాఫెడ్ మరళా కొనుగోలు కేంద్రాలు తెరిచి క్వింటాకు రూ.5,400 కనీసమద్దతు ధర ఇస్తే బహిరంగమార్కెట్‌లో కూడా ధరలు పెరిగే అవకాశాలున్నాయని రైతులు అభిప్రాయపడుతున్నారు. అ నేపథ్యంలో పోటీ ఇచ్చేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేయాలని రైతులు కోరుతున్నారు.

కేంద్రాల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని కోరాం

మినుము కొనుగోలు కేంద్రాలకు అనుమతులు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని మార్కెఫెడ్ జిల్లా మేనేజర్ నళిని తెలిపారు. అనుమతులు వచ్చిన వెంటనే మినుము కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసే అవకాశం ఉంది. దీనికోసం కృషిచేస్తున్నాం. రైతుల సమస్యలు మా దృష్టికి వచ్చాయని అన్నారు.

– మార్కెఫెడ్ జిల్లా మేనేజర్ నళిని

విట్- ఏపీలో ఆర్డీఏ కమిషనర్

చెరుకూరి శ్రీధర్ జెండా ఆవిష్కరణ

రాజధాని ప్రతినిధి, అమరావతి : వెల్లూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అమరావతిలో 69వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. సీఆర్డీ కమిషనర్ ముఖ్య అతిథి పాల్గొని జెండా వందనం చేసారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరుచుకుని ఉన్నత వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలని అప్పుడే అగ్ర స్థానంలో ఉంటారని ఆయన సూచించారు, ప్రపంచ స్థాయి నగరంగా మారబోతున్న అమరావతిలో ఆ స్థాయి విద్యాసంస్థలు ఉండాలన్న ఆకాంక్షతో ముఖ్యమంత్రి చంద్రబాబు విట్ కాలేజిని ఇక్కడ ఏర్పాటు చేయించారన్నారు. నెలల్లోనే సొంతభవనాల్లో క్లాసులు నిర్వహించటం గొప్ప విషమని, రాబోయే రోజుల్లో అమరావతి టెక్నాలజీ హబ్‌గా మారబోతుందని ఇక్కడ నుండే ప్రపంచం గర్వపడే నిపుణులు బయటకు వస్తారన్న నమ్మకం ఆయనకు ఉందన్నారు. నవంబర్ 12 ఫెర్రీ ఘాటలో జరిగిన బోటు ప్రమాదంలో సమయంలో ప్రయాణీకులను కాపాడిన మత్సకారులు నడికుదిత పిచ్చయ్య, కన్నా శివదుర్గారావులను, వారధి మీద నుంచి దూకి ఆత్మహత్య చేసుకోబోయే వారిని కాపాడుతున్న హెడ్ కానిస్టేబుల్ బండ్ల నాగేశ్వరావుని విట్ కాలేజీ యాజమాన్యం ఆధ్వర్యంలో చెరుకూరి శ్రీధర్ సత్కరించారని పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ఎల్ మురళీకృష్ణ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విట్ ఏపీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శేఖర్ విశ్వనాధన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సంధ్యా పెంటారెడ్డి వైస్ చాన్సలర్ డాక్టర్ డి. శుభాకర్ రిజిస్ట్రార్ డాక్టర్ సి.ఎల్.వి. శివకుమార్, విద్యార్థులు ప్రొఫెసర్లు, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో సోలార్ అకాడమీ!

- సౌర విద్యుత్ పరికరాల తయారీకీ ఏకాన్ సిద్ధం..
- విజయవాడ-అమరావతి మధ్య హైపర్‌లూప్
- దావోస్‌లో పలు కంపెనీల ప్రతినిధులతో మంత్రి నారా లోకేష్ భేటీ

రాజధాని ప్రతినిధి, అమరావతి : రాష్ట్రంలో సోలార్ విద్యుత్ పరికరాల తయారీ కంపెనీతో పాటు గ్రామీణ యువతకు శిక్షణ ఇచ్చేందుకు సోలార్ అకాడమీ ఏర్పాటుచేసేందుకు ఏకాన్ లైటింగ్ ఆఫ్రికా కంపెనీ సహ వ్యవస్థాపకుడు ఏకాన్ సంసిద్ధత వ్యక్తం చేశారు. రాష్ట్ర ఐటీమంత్రి నారా లోకేశ్ చేసిన ఈ ప్రతి పాదనకు ఆయన అంగీకరించారు. మరో వైపు విజయవాడ-అమరావతి మధ్య హైపర్‌లూప్ ఏర్పాటు పైలట్ ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తిచేయాలని లోకేశ్ కోరారు. హైపర్‌లూప్ కంపెనీ ప్రతినిధులు బిపాప్, అవిరుక్, జోయెల్‌తో ఆయన చర్చించారు. దానోస్ పర్యటనలో భాగంగా లోకేశ్ పలు కంపెనీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. విజయవాడ-అమరావతి మధ్య 12కి.మీ.మేర హైపర్‌లూప్ ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే అంగీకారం కుదిరింది. పునరుత్పాదక ఇంధనం, సోలార్ విద్యుత్, దాని విడిభాగాల తయారీ రంగంలో ఉన్న ఏకాన్ లైటింగ్ ఆఫ్రికా.. రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించింది. 3నెలల్లో సోలార్ విడిభాగాల తయారీ కేంద్రం, అకాడమీ ఏర్పాటుపై ప్రతిపాదనలు, కార్యాలచరణ పూర్తిచేసి పనులు ప్రారంభిస్తామని తెలిపింది. ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు. కాగా, రాష్ట్రంలో ఇన్నోవేషన్ ల్యాబ్ ఏర్పాటుకు న్యూయార్క్ యూనివర్సిటీ గవర్నమెంట్ ల్యాబ్ అంగీకరించింది. ఆ ల్యాబ్ ప్రొఫెసర్ బెత్ సైమెన్‌తో లోకేశ్ భేటీ అయ్యారు. తమ రాష్ట్రంలో పింఛన్లు, రేషన్, భూసార పరీక్షలు, భూగర్భ జలాలు, వాతావరణం, ఇ-ఫైల్ క్లియరెన్స్ ఇలా అనేకచోట్ల టెక్నాలజీ వినియోగించి రియల్‌టైమ్ గవర్నెన్స్ అమలుచేస్తున్నామన్నారు. డేటా వినియోగం ద్వారా పాలనతో నూతన ఆవిష్కరణలు, పనితీరు నిర్వహణ, డ్యాష్ బోర్డింగ్‌లో సహకారం అందించాలని కోరారు. రాష్ట్రంలో న్యూయార్క్ విశ్వవిద్యాలయ ఇన్నోవేషన్ ల్యాబ్ ఏర్పాటుచేయాలని కోరారు. తద్వారా పాలనలో వినూత్న ఆవిష్కరణలకు, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలను పారిశ్రామివేత్తలుగా తయారు చేసేకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనికి సైమెన్ అంగీకరించారు. ల్యాబ్ ఏర్పాటు చేసి.... అమెరికా నుంచి ఉత్తమ ప్రొఫెసర్లను తీసుకొచ్చి శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు.

విరిసిన 'పద్మా'లు

- ఇళయ రాజాకు పద్మవిభూషణ్
- ధోనికి పద్మభూషణ్, కిదాంబి శ్రీకాంత్‌కు పద్మశ్రీ
- 2018 పద్మ అవార్డుల ప్రకటన

ఢిల్లీ : ప్రముఖ సినీ సంగీత దర్శకుడు ఇళయరాజాకు పద్మవిభూషన్ దక్కింది. క్రికెటర్ మహేందర్‌సింగ్ ధోనీకి పద్మభూషణ్ షట్లర్, కిదాంబి శ్రీకాంత్‌కు పద్మశ్రీ లభించాయి. వివిధ రంగాల్లో విశేష సేవలందించిన పలువురు ప్రముఖులకు 2018 సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డులను ప్రకటించింది. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఈ ఏడాది విద్య, వైద్యం, కళలు, సామాజిక సేవ,సాహిత్యం తదితర రంగాల్లో విశేష కృషి చేసిన ప్రముఖులకు ఏటా ఈ పురస్కారాలను ప్రకటించి గౌరవించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. దీనిలో భాగంగా ఈ ఏడాది కళారంగానికి చెందిన గులాం ముస్తఫా ఖాన్‌లతో పాటు సాహిత్యం, విద్యారంగంలో కేరళకు చెందిన పరమేశ్వరన్‌ను పద్మవిభూషణ్‌తో కేంద్రం గౌరవించింది. వివిధ రంగాలకు చెందిన మరో ఎనిమిది మందికి పద్మభూషణ్ ప్రకటించింది. ఈ ఏడాది మొత్తం 85 మంది పద్మపురస్కారాలు ప్రకటించారు. మొత్తం 73 మందికి పద్మశ్రీ పురస్కారాలను ప్రకటించారు. విద్యారంగంలో మహరాష్ట్రకు చెందిన శాస్త్రవేత్త అరవింద్ గుప్తా వైద్యరంగంలో కేరళకు చెందిన ఎం. ఆర్ రాజగోపాల్, లక్ష్మీ కుట్టి, హిమాచల్‌ప్రదేశ్‌కు చెందిన యేషి ధోడెన్, కర్ణాటకకు చెందిన సలగత్తి నరసమ్మ, కళారంగంలో మధ్యప్రదేశ్‌కు చెందిన భజ్జు శ్యామ్, మహారాష్ట్రకు చెందిన విజయలక్ష్మీ నవనీత కృష్ణన్, సామాజిక సేవా రంగంలో బంగాల్‌కు చెందిన 98 ఏళ్ల సుధాన్షు బిశ్వాస్, సుభాషిణి మిస్త్రీ క్రీడారంగంలో మహారాష్ట్రకు చెందిన మురళీకాంత్ పేట్కర్, సైన్స్ అండ్ ఇంజినీరింగ్ రంగంలో తమిళనాడుకు చెందిన రాజగోపాలన్ వాసుదేవన్, తదితరులను ఈ పురస్కారానికి ఎంపిక చేసింది.

2018 ఏడాదిలో ప్రతిష్టాత్మక పురస్కారాల కోసం మొత్తం 15700 మంది దరఖాస్తు చేసుకున్నారు. గతేడాది ఈ పద్మ అవార్డులను మొత్తం 89 మందికి కేంద్రం ప్రకటించింది.

ఏపీలో ఆలస్యమైన జెండావందనం

ఇదిలా ఉండగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ముఖ్యమంత్రి గణతంత్ర వేడుకల్లో పాల్గొనకపోవడం ఇదే ప్రథమమని రాజకీయవర్గాలు స్పష్టం చేస్తున్నాయి. సాధారణంగా వేడుకలు ఉదయం 7 గంటల నుంచి 9 గంటల మధ్యలో జరిగాల్సి ఉంది. అనంతరం అల్పాహారవిందు కార్యక్రమం జరుగుతుంది. అయితే ఈ సారి 11.28 గంటలకు గవర్నర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, మధ్యాహ్నం 12.35 గంటలకు రాష్ట్రీయ రెడ్ సెల్యూట్‌తో గవర్నర్‌కు వీడ్కోలు పలకడంతో కార్యక్రమం ముగిసింది. దీంతో మధ్యాహ్నం భోజనం చేయాల్సిన సమయంలో అల్పాహారం విందు ఏర్పాటు చేసారేమిటీ? అని అధికారుల్లో కొందరు గుసగుసలాడినట్లు సమాచారం. ఉదయం జరగాల్సిన పతాకావిష్కరణ కార్యక్రమం మధ్యాహ్నానానికి మారడంతో దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే ఆలస్యంగా ఏపీలో జెండా పండుగ జరిగిందనే విమర్శలు కూడా వెల్లువెత్తుతున్నాయి.

రాష్ట్రపతి ఉద్వేగం

ఈ వేడుకల్లో భారత అత్యుత్తమ మిలటరీ సేవా పురస్కారం (శాంతి సమయల్లో ఇచ్చే) అశోకచక్రను ఐఏఎఫ్ గరుడ్ కమాండ్ కార్పొరల్ జ్యోతి ప్రకాశ్ నిరాలా (మరణానంతరం)కు అందజేశారు. ఈ అవార్డు ఇస్తున్న సమయంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఉద్వేగానికి గురయ్యారు, గతేడాది నవంబర్‌లో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులతో పోరాడుతూ అమరుడైన ఎయిర్‌ఫోర్స గరుడ్ కమాండోచ కార్పొరల్. జ్యోతి ప్రకాశ్ నిరాలా ఈ ఏడాది అశోకచక్ర అవార్డుకు ఎంపికయ్యారు. నిరాలా భార్య సుష్మానంద్ ఆయన తల్లి మాలతీ దేవీ ఈ అవార్డును అందుకున్నారు. అశోక చంక్రఅందిస్తున్న సందర్భంగా రాష్ట్రపతి ఉద్వేగానికి గురయ్యారు. తన సీట్లో తిరిగి కూర్చోగానే చెమ్మగిల్లిన కల్లను తుడుచుకుంటూ కనిపించారు.

'బైబిల్ ' మహోత్సవాలకు సర్వం సిద్ధం

నేటి నుంచి

మూడు రోజులపాటు సభలు

పెదకాకాని : గుంటూరు సమీపంలోని ఆచార్య నాగార్జున వర్సిటీ ఎదుట బైబిల్ మిషన్ 80వ మహోత్సవాల నిర్వహణకు సర్వం సిద్ధమైంది. మూడు రోజున పాటు జరిగే మహోత్సవాలకు సంబంధించి ప్రార్థనలు మొదలయ్యాయి. ఇప్పటికే రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు ఇక్కడకు చేరుకున్నారు. ప్రతిరోజూ తెల్లవారుజూము 4 నుంచి 8 గంటల వరకు ధ్యానం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు, రాత్రి 7 నుంచి 10 గంటల వరకు బోధకుల వాక్యోపదేశం ఉంటుందని కన్వీనర్ శామ్యూల్ కిరణ్ తెలిపారు. ఈ మహోత్సవానికి హాజరైన భక్తులందరికీ మూడు రోజుపాటు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. అవాంఛనీయ సంఘలనలు జరగకుండా ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఫిబ్రవరి 3 నుంచి 5 వరకు

అమరావతి బౌద్ధ ఉత్సవాలు : అఖిల ప్రియ

రాజధాని ప్రతినిధి, అమరావతి : బౌద్ధ బోధనలతో విలసిల్లిన అమరావతిలో బుద్ధుడి అఖండ నామస్మరణతో ప్రపంచ రికార్డు సృష్టించేందుకు పర్యాటక శాఖ సన్నద్ధమవుతోంది. విశ్వశాంతి కోసం అమరావతి బౌద్ధ సాంస్కృతిక ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని ఏపీ పర్యాటకశాఖ మంత్రి భూమా అఖిల ప్రియ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ ప్రప్రథమంగా 1000 మంది బౌద్ధ భిక్షువులతో ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని, ఇది ప్రపంచ రికార్డు కాబోతోందన్నారు. వెలగపూడి అమరావతి సచివాలయంలో పర్యాటక శాఖ మంత్రి అఖిల ప్రియ, కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, ఏపీటీడీసీ ఎండి హిమాన్షు శుక్లాతో కలిసి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఫిబ్రవరి 3 నుంచి 5 వరకు విజయవాడలో అమరావతి బౌద్ధ సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. హీనయాక బౌద్ధ ధర్మం పుట్టిన నవ్యాంధ్రను సాంస్కృతిక రాజధాని గా చాటి చెప్పడమే ఈ ఉత్సవాల లక్ష్యమని ఆమె వివరించారు. ఈ ఉత్సవాలకు దేశ విదేశాల నుంచి భారీగా బౌద్ధ భిక్షువులు, ప్రముఖులు తరలివస్తారన్నారు. అమరావతి బౌద్ధ స్తూపంతో పాటు నాగార్జునకొండ, తొట్లకొండ, అనువు, వంటి బౌద్ధారామాలను వారు సందర్శిస్తారని దీంతో విదేశీ టూరిజానికి ఉపకరిస్తుందని అఖిల ప్రియ వివరించారు. కార్యక్రమంలో బౌద్ధ గురువుల సందేశాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని, ఫిబ్రవరి 4న విశ్వశాంతి కోసం బౌద్ధ భిక్షువులు ప్రార్థనలు చేస్తారని తెలిపారు. కొలంబో నుంచి తొలి బౌద్ధ సన్యాసిని భిక్కున్ని కుసుమ కూడా వస్తున్నారని టిబెట్‌తో పాటు మలేషియా, సింగపూర్, శ్రీలంక, అమెరికా తదితర దేశాల నుంచి బౌద్ధ గురువులు వస్తున్నారని, వీరితో కలిసి ఆన్‌లైన్‌లో వేల మంది దేశ, విదేశీయులు మంత్రోచ్ఛరణలో పాల్గొంటారని వివరించారు. ఇంత పెద్ద ఎత్తున బౌద్ధ భిక్షువుల సమ్మేళనం, ప్రార్థనలు జరగడం ప్రపంచ రికార్డని, వీటిలో ప్రజలంతా పాల్గొనవచ్చని మంత్రి వెల్లడించారు. టూరిజం శాఖ కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా మాట్లాడుతూ, గతేడాదికంటే విదేశీ పర్యా టకుల సంఖ్య ఈ ఏడాది 11 శాతం పెరిగిందన్నారు. నవ్యాంధ్రకు పర్యాటకుల రాక పెరిగిందని, అయితే, విదేశీ పర్యాటకులు ఎక్కువ మంది వస్తే, తద్వారా రాష్ట్రానికి ఆదాయం మరింత పెరుగుతుందన్నారు. ఒక పగటి టూరిస్ట్ వల్ల తలసరి రూ.830 ఆదాయం వస్తే. దినసరి పర్యాటకుడితో రూ.3,300 ఆదాయం పెరుగుతుందన్నారు. విదేశీ టూరిస్టుల వల్ల రూ.1.50 లక్షల వరకు విదేశీ మారకం మనకు లభిస్తుందని మీనా వివరించారు. విజయవాడలో నిర్వహించే ఈ ఉత్సవాలకు బెంగళూరు, బుద్ధగయ, ధర్మశాలి, హుబ్లీ తదితర ప్రాంతాల నుంచి తరలి వచ్చే బౌద్ధ భిక్షువుల కోసం వంద బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీటీడీసీ ఎం.డి. హిమాన్షు శుక్లా పేర్కొన్నారు.

Printed & Published by Shri Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor Shri Pattan Hussain Khan. RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699, Email : info@rajadhanivartalu.com